




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

శనివారం 26 ఏప్రిల్ 2025 : పేజీలు 8


## వేసవి నీటి ఎద్దడిపై...

# ప్రత్యేక దృష్టి

పెండింగ్ పనులు పూర్తి చేయండి

కడప నగర అవసరాలకు ఆదినిమ్మాయపల్లి రిజర్వాయర్‌లో నీటిని నిల్వ చేయండి..

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :**

వేసవిలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నీటి కొరత రాకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత నీటిపారుదల ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో.. వేసవిలో తాగునీటి అవసరాలను తీర్చే ఏర్పాట్ల సన్నద్ధతపై.. సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వేసవిని దృష్టిలో ఉంచుకుని రానున్న రెండు నెలలు జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో తాగునీటి కొరత రాకుండా ప్రత్యేక, ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానంగా కడప .. మిగతా 2పేజీలో





## పుష్ప 'గిరి ప్రదక్షిణ' పై..

# వివాదం?

### పుష్పగిరి గిరి ప్రదక్షిణపై వివాదానికి ఆజ్యం

- నిలిపివేసేందుకు కుట్ర జరుగుతోందని భక్తుల ఆరోపణలు
- దేవాదాయ శాఖ ద్వంద ప్రమాణాలు ◆ పూటకో మాట..
- పుష్పగిరి క్షేత్రంపై మధ్యవర్తుల జోక్యం ◆ వత్తాసు పలుకుతున్న అధికారులు

**కడప బ్యూరో - మేజర్ న్యూస్**

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన పుష్పగిరి క్షేత్రం చుట్టూ వివాదం రాజుకుంటోంది. పుష్పగిరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యా శంకర భారతి స్వామి ప్రారంభించిన గిరి ప్రదక్షిణను నిలిపివేసేందుకు కుట్ర జరుగుతోందని హిందు సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఆగమ శాస్త్రాలు, ఆలయ చరిత్ర తెలియని కొంత మంది మధ్యవర్తుల జోక్యం క్షేత్రంపై అధికమైంది. దేవాదాయ శాఖ అధికారులు కూడా వారికే వత్తాసు పలుకుతూ ధ్వంద ప్రమాణాలు పాటిస్తున్నారు. దక్షిణ కాశీగా, పంచానది క్షేత్రంగా, రెండవ హంపీగా ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన పుష్పగిరి అభివృద్ధిని విస్మరించి అనవసరమైన వివాదాలను సృష్టిస్తూ భక్తుల మనోభావాలతో ఆటలాడుతున్నారు. వందేళ్ల క్రితం పుష్పగిరిలో గిరి ప్రదక్షిణ అట్టహాసంగా జరిగి పరిస్థితుల ప్రభావంతో నిలిచిపోయింది. ఈ స్థితిలో పుష్పగిరికి శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థాన పీఠాధీపది శ్రీ విభూషిత శ్రీ విద్యాశంకరభారతి స్వామి రాకతో మళ్లీ ఇక్కడ గిరి ప్రదక్షిణకు పున:ప్రారంభమైంది. మళ్ళీ ఈ గిరి ప్రదక్షిణను కొందరు వివాదం చేయాలని ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వార్త 2లో...

రెండవ దక్షిణ కాశీలో.. ప్రారంభమైన

## వార్షిక బ్రహ్మోత్సవాలు

పుష్పగిరిలో అంకురార్పణం..

.. వార్త 2పేజీలో



## రైతు సమస్యలపై...

# ఆందోళనకు రెడీ



**పులివెందుల, మేజర్‌న్యూస్ :**

పులివెందుల నియోజకవర్గ పరిధిలోని రెవెన్యూ అధికారుల తీరుతో రైతాంగం ఆవేదన చెందుతోందని, రీ సర్వే కన్నా ముందుగల రికార్డులను అందజేయడంలో యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తుందని పరిస్థితి ఇలాగే కొనసాగితే రైతాంగంతో కలిసి ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తన ఇంటి ఆవరణలో ఏర్పాటు ..మిగతా 2పేజీలో

పహల్గాం దాడులకు నిరసనగా..

## భారీ నిరసన ర్యాలీ



4లో

ప్రతి ఇంటికి

# నీటి సౌకర్యం



రూ.కోటి 31 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి..

**కమలాపురం మేజర్‌న్యూస్:**

ప్రతి ఇంటికి నీటి సౌకర్యం ఉండాలని ప్రజలకు నీటి కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు, సభా భవనంలో జరిగిన మండల స్థాయి సమావేశంలో శుక్రవారం ఎమ్మెల్యే పాల్గొన్నారు, ముందుగా నగర పంచాయతీ పరిధిలోని మెయిన్ రోడ్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు 77 లక్షలతో సీసీ రోడ్లు - (మరియు) 30 లక్షలకు తాగునిటీ పైపు .. మిగతా 2పేజీలో

# రైతు సమస్యపై ఆందోళనకు రెడీ

**రెవెన్యూ అధికారులుచిన్న చిన్న సమస్యలే పరిష్కరించకపోతే ఎలా**

**రైతులతో కలిసి ధర్నా చేస్తాం ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి**

**రెవెన్యూ అధికారులు ఉన్నది ఎందుకు**

**జీతాలు తీసుకొని నిమ్మకు నీరు ఎక్కినట్లు వ్యవహరించడం దేనికి సంకేతం**

**ఒకరోజు జీతాలు ఆలస్యమైతే గోల పెట్టే రెవెన్యూ అధికారులు**

**ప్రజా సర్వేంట్లమని గుర్తుండదా**

**రైతుల పట్ల ఇంత నిర్లక్ష్యమా**

**రెవిన్యూ యంత్రాంగ తీరుతో రైతాంగం ఆవేదన**

**ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి**

(మొదటి పేజీ తరువాయి)

చేసినటువంటి విలేకరుల సమావేశంలో రెవెన్యూ యంత్రాంగ తీరుపై ఆయన మండిపడుతూ రైతాంగ సమస్యల పరిష్కారంపై నిర్లక్ష్యం వహించడం సరికాదని ముఖ్యంగా పులివెందుల నియోజకవర్గంలోని తొండూరు మరియు చక్రాయపేట మండలాలలో రీ సర్వే వలన వారికి సంబంధించిన వన్ బి, అడంగల్లు మరియు వారి పేర్లు ఆన్లైన్లో లేకపోవడం వలన రుణాలు పొందడంలోనూ, అమ్మకాలు మరియు కొనుగోలుకు సంబంధించి అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని, 2022లో ప్రారంభమైన రీ సర్వే ప్రారంభిస్తే నేటికీ అనేక రకాల సమస్యలు ఉన్నాయని, అనేక సందర్భాలలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీఓ ఎంఆర్ఓ మరియు కౌన్సిల్ సమావేశాలలో సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదని, 2022 కన్నా ముందు గల రికార్డులను మరియు సర్వే పూర్తయి ఎలాంటి వివాదాలు లేని వివరాలను ఆన్లైన్లో ఉంచాలన్న ముఖ్యమంత్రి సూచనలు అమలు కాకపోవడం శోచనీయమని, చిన్న సమస్యలే పరిష్కరించకపోతే ఎలా అని, మొదటి విడత రెవెన్యూ సదస్సులలో వచ్చిన వినతులను పరిష్కరించకుండా రెండో విడత సదస్సులు ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమని, రెవెన్యూ అధికారులు ఉన్నది ఎందుకు జీతాలు తీసుకొని నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, ఒకరోజు జీతాలు ఆలస్యమైతే గోల పెట్టే రెవెన్యూ అధికారులు ప్రజా సేవకులమని గుర్తించాలని, రైతుల పట్ల ఇంత నిర్లక్ష్యమా అని పరిస్థితులు ఇలాగే కొనసాగితే రైతాంగంతో కలిసి ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి నీటి ఎద్దడిపై ప్రత్యేక దృష్టి

(మొదటి పేజీ తరువాయి)



నగరానికి తాగునీటి అవసరాలను దృష్టిలో కొరత లేకుండా.. మైలవరం ప్రాజెక్టు ద్వారా ఆదినిమ్మాయపల్లె ఆనకట్ట వద్ద నీటిని నిలచేసి పొదుపుగా వాడుకునే చర్యలు చేపట్టాలన్నారు. పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాలకు ఎలాంటి కొరత లేకుండా తాగునీటి సదుపాయం, అలాగే గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు నీటి కొరత లేకుండా ముందస్తు ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. మే నెల నాటికి పులివెందుల పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని ప్రాంతాల్లో సమృద్ధిగా తాగునీరు అందేలా.. పెండింగ్ లో ఉన్న తాగునీటి సరఫరా పనులను పూర్తి చేసి ప్రారంభోత్సవం చేసేలా దృష్టి సారించాలన్నారు. అందుకు సంబంధించి చేపట్టాల్సిన పనులకు ఇంకా ఏవైనా అవసరం అయితే ప్రతిపాదనలను అందజేసి.. త్వరితగతిన పనులను పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా అధిక నీటి ఎద్దడి పరిస్థితులు లేకపోయినప్పటికీ.. ఈ వేసవిలో అన్ని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకు సరిపడా ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు సంబంధించి ప్రణాళికలను రూపొందించాలని.. ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజినీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణ, ప్రాంతాల్లో తాగునీటి అవసరాలతో పాటు రూరల్ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి పులివెందుల మున్సిపాలిటీకి తాగునీరందించే పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రాజెక్టుల ఇంజనీరింగ్ అధికారులు, ఏపీఎస్పీడిసిఎల్, ఆర్ డబ్ల్యుఎస్, పబ్లిక్ హెల్త్, ఆర్ అండ్ బి, మున్సిపల్ కమిషనర్లు, పబ్లిక్ హెల్త్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పుష్పగిరిపై వివాదం

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్ :** దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన పుష్పగిరి మహా క్షేత్ర వైభవాన్ని మరింత ఇనుమడించేలా చర్యలు తీసుకోవాల్సిన దేవాదాయ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వివాదాలకు ఆజ్యం పోస్తున్నారు. ఎటువంటి అధికారిక ఉత్తర్వులు లేకున్నా ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయాల వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పుష్పగిరి క్షేత్రానికి సంబంధం లేని వ్యక్తులను ప్రోత్సహించేలా వ్యవహరిస్తూ వారి సూచనలు పాటించి లక్షల మంది భక్తుల మనోభావాలు దెబ్బతీయడం ఏమిటని హిందూ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. పుష్పగిరి క్షేత్రంలో 2023 మార్చి 1న పుష్పగిరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యా శంకర భారతి స్వామి వారి స్వహస్తాలతో శుభ సమయాన అంగరంగ వైభవంగా ప్రారంభమైన పుష్పగిరి గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని పూర్తిగా నిలిపి వేసేందుకు కుట్రలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో హిందూ సంఘాల్లో ఆందోళన మొదలైంది. దేవాదాయ శాఖ అధికారులు తమ నిర్ణయాలతో భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని హిందూ సంఘాలు ఆరోపిస్తున్నాయి. గత నాలుగు రోజుల క్రితం పుష్పగిరి గిరి ప్రదక్షిణను అనధికారికంగా ఎవరు నిర్వహించవద్దని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేషీ అధికారులు చెప్పారని ఆలయ ఈవో శ్రీనివాసులు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ మల్లిఖార్జున ప్రసాద్ ప్రకటించారు. దీంతో వివాదం మొదలైంది. పుష్పగిరి గిరి ప్రదక్షిణ ప్రారంభమై ఈ ఏడాది ఏప్రిల్ మాసానికి 26 పౌర్ణమి లు పూర్తి అవుతాయి. ఇంతకాలం లేని.. రాని దోషాలు కొంతమందికి ఇప్పుడెందుకు గుర్తుకొచ్చాయో ఆ దేవుడికే తెలియాలి. నిరాటంకంగా, అద్భుతంగా జరుగుతున్న గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని నిలిపి వేయాలనుకోవడం భక్తులు జీర్ణించుకోలేకున్నారు. ఇప్పటికే చాలామంది భక్తులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి 100 సంవత్సరాల క్రితం పుష్పగిరి పుణ్యక్షేత్రానికి సంబంధించి దాదాపు 100 శివాలయాలకుపైగా కొండ చుట్టూ ఉండేవి. ఆకారణంగా ఒక్కసారి గిరి ప్రదక్షిణ చేస్తే 100 శివాలయాలను సందర్శించి పుణ్యం కలుగుతుందని భక్తుల్లో గట్టి విశ్వాసం ఉండేది. ఆ విధంగా గిరి ప్రదర్శనకు గతంలో అంకురార్పణ జరిగింది. గిరి ప్రదక్షిణ చేసిన భక్తులు కోరుకున్న కోరికలు నెరవేరతాయని భావిస్తారు. సంతానం లేని వారు గిరి ప్రదక్షిణ చేస్తే సంతానం కలుగుతుందన్న నమ్మకం ప్రబలంగా ఉంది. కానీ రానురాను కొన్నాళ్లకు అక్కడి శివాలయాలు శిథిలావస్థకు చేరుకోవడంతో గిరి ప్రదక్షిణ కూడా ఆగిపోయిందని స్థానికులు చెబుతున్నారు. అనంతరం ఇప్పుడు పీఠాధిపతుల అనుమతులు తీసుకొన్న హిందూ పరిషత్ ముఖ్యులు 2023 మార్చి 1వ తేదీన మళ్లీ ఈ గిరి ప్రదర్శనను ప్రారంభించారు. గిరి ప్రదక్షిణ అంటే ఠక్కున గుర్తుకు వచ్చేది అరుణాచలం.. అరుణాచలంలో గిరి ప్రదక్షిణ దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. దక్షిణ కాశీగా పేరొంది.. చారిత్రకంగా నేపథ్యం ఉన్న పుష్పగిరిలో గిరి ప్రదక్షిణ నిర్వహించే విషయం నేటి తరానికి తెలియదు. వందేళ్ల క్రితం పుష్పగిరిలో గిరి ప్రదక్షిణ అట్టహాసంగా జరిగి పరిస్థితుల ప్రభావంతో నిలిచిపోయిన అంశం ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఈ స్థితిలో పుష్పగిరికి శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థాన పీఠాధీశ్వరులు శ్రీ విభూషిత శ్రీ విద్యాశంకరభారతి స్వామి రాకతో మళ్లీ ఇక్కడ గిరి ప్రదక్షిణకు పున:ప్రారంభమైంది. అయితే కొంత మంది ఈ గిరి ప్రదక్షిణను కొందరు వివాదం చేయాలని ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తర్వాత రాష్ట్రంలోని సింహాచలంలో నిర్వహిస్తున్న గిరి ప్రదక్షిణ ఉత్తరాంధ్ర ప్రజలకు చిరపరిచితమే.. ఇటీవల విజయవాడ కనకదుర్గమ్మ కొండ చుట్టూ కూడా గిరి ప్రదక్షిణను నిర్వహిస్తున్నారు. అదేరీతిలో తెలుగురాష్ట్రాల్లో పలు దేవాలయాల్లోనూ క్రమక్రమంగా గిరి ప్రదక్షిణలను ప్రారంభిస్తున్నారు.

**గిరి ప్రదక్షిణపై ఎందుకీ వివాదం..**

దేవాదాయ శాఖ అధికారులు చేసిన ప్రకటనతో గిరి ప్రదక్షిణపై వివాదం ప్రారంభమైంది. అసలు ఏ కారణంతో గిరి ప్రదక్షిణను నిలివేయాలని చూస్తున్నారో అర్థం కావడం లేదని భక్తులు ప్రశ్నిస్తున్నారు. అసలు గిరి ప్రదక్షిణపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ పేషీ ఎందుకు స్పందించింది?.. ఏ సమస్యపై ఆరా తీశారు?.. దేవాదాయ శాఖ అధికారులు చెబుతున్నట్లు పేషీ అధికారులు పుష్పగిరిని సందర్శించారా?.. ఏ అంశాలపై ఆరా తీశారు?.. వారెందుకు ప్రకటన చేయలేదని హిందు సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. డిప్యూటీ సీఎం పేషీ నుంచి వచ్చిన ఆదేశాలు ఏమిటో అధికారులు స్పష్టం చేయడం లేదు. బయట పెట్టడం లేదు. ఆది పూజ నిర్వహించి గిరి ప్రదక్షిణ ప్రారంభిస్తామని అధికారులు చెబుతున్నారు. అంటే పుష్పగిరి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యా శంకర భారతి స్వామి గిరి ప్రదక్షిణ ప్రారంభిస్తున్న సమయంలో ఎటువంటి పూజలు నిర్వహించకుండానే గిరి ప్రదక్షిణ ప్రారంభించారా?.. అంటూ భక్తులు ప్రశ్నిస్తున్నారు. పీఠాధిపతులు చేతుల మీదుగా ప్రారంభమైన గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని నిలిపివేస్తున్నట్లు కనీసం వారి దృష్టికైనా తీసుకెళ్ళారా? అంటూ హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

**డిప్యూటీ సీఎం పవన్ దృష్టికి..**

పుష్పగిరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యా శంకర భారతి స్వామి ప్రారంభించిన గిరి ప్రదక్షిణను నిలిపివేయాలని నిర్ణయించడంపై హిందూ సంఘాలు, ధార్మికవేత్తలు రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. పీఠాధిపతి ప్రారంభించిన గిరి ప్రదక్షిణ అనధికారం అనడంపై దేవాదాయ శాఖ అధికారులపై జై హిందూస్తాన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వంగల గోవర్ధన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది పుష్పగిరి పీఠాధిపతి వారిని అవమానపరచడమే అవుతుందని వారు ఒక ప్రకటనలో తెలిపారు. పీఠాధిపతికి క్షమాపణ చెప్పాలని వారు కోరారు.

**ఎటువంటి ఆదేశాలు లేవు..**



పుష్పగిరి గిరి ప్రదక్షిణను నిలిపివేయమని ఎటువంటి ఆదేశాలు లేవని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్ స్పష్టం చేశారు. గిరి ప్రదక్షిణను నిర్వహించుకోవచ్చని తెలిపారు. శుక్రవారం నేటి దినపత్రిక సూర్య ప్రతినిధితో అసిస్టెంట్ కమీషనర్ మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలోని కొన్ని దేవాలయాల అభివృద్ధికి సంబంధించి కొన్ని వినతిప త్రాలు అందాయని వాటిని పరిశీలిస్తున్నామని తెలిపారు. పుష్పగిరిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని మరికొన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.

# ప్రతి ఇంటికి నీటి సౌకర్యం

(మొదటి పేజీ తరువాయి)

లైన్స్‌కు శంకుస్థాపన చేశారు. మరియు ఎన్టీఆర్ సుజల స్రవంతి - తాగు నిటీ నూతన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. మరియు కమలాపురం నగర పంచాయతీకి కొత్తగా స్వచ్ఛ భారత్ కోసం క్లిన్, గ్రీన్ - 24 లక్షలతో - గార్ బేజ్ (చెత్తను తీసుకు వెళ్లే వాహనాలకు) పచ్చజెండ ఊపి ప్రారంభించారు, సామజిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ - హాస్పిటల్ డవలప్ మెంట్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాస్పెటల్ గత వైసీపీ పాలనలో నూతనంగా నిర్మించారన్నారు కానీ అప్పుడే వర్షం వస్తేనే కారతుందని రోగులకు సంబందించిన మెడిషన్ పాడు అవుతుంది. హాస్పెటల్ సిబ్బంది ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు రోగులకు ఎక్స్ రే - ల్యాబ్ - ఈసీజీ - మెడిసన్ - కుక్క కరిస్తే మందు పాము కాటుకు మందులు - హాస్పెటల్ కు కాంపౌండ్ వాల్ - రోగులకు బెడ్లు - మహిళల కాన్పులకు ఆపరేషన్ థియేటర్ లో వైద్యం కు కావసిన సదుపాయాలు - విద్యుత్ జెనరేటర్ - వచ్చిన రోగులకు వైద్యం ఆస్పత్రి అభివృద్ధికి కావలసిన సదుపాయాల పైన డాక్టర్లతో (మరియు) సిబ్బందితో - హాస్పెటల్ మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి చర్చించారు అనంతరం ఎంపీడీవో సభా భవనం జరుగుతున్న సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మండల ప్రభుత్వ అధికారులతో మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో - త్రాగునిరు కొరత లేకుండా చుడలని ఆదేశించారు తరువాత స్వచ్ఛ భారత్ - ప్రతి పల్లెలో పరతి ఇంటి ముందు శుభ్రత పాటించాలని మురికి నీరు రోడ్లపైకి రాకుండా శుభ్రత పాటించాలని మరికి కాలువలు లేనిచోట ఎస్టీ మెంట్లు రెడీ చేయండి అని అధికారులను ఆదేశించారు సర్పంచులు ఎంపీటీసీలు జడ్పీటీసీ లు పార్టీలకు అతీతంగా తప్పకుండా ప్రతి పంచాయతీ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆయన తెలిపారు కమలాపురం నగర పంచాయతీ అభివృద్ధి కోసం ఒక కోటి 30 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని




ఆయన తెలిపారు కమలాపురం అభివృద్ధి దయంగా పనిచేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి లోకేష్ సారధ్యంలో కమలాపురం నియోజకవర్గానికి అభివృద్ధి కోసం అవసరమైన నిధులు తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు ప్రజా ప్రతినిధులు అధికారులు నాయకులు అందరూ కలిసి కమలాపురం మండల అభివృద్ధికి కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు చెన్నకేశవరెడ్డి, జడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి ,ఎంపీడీవో ఈవోపీఆర్డి కెజియ, ఏపిఎం గంగాధర్, ఏపీవో పార్థసారథి, ఎంఈఓ లు బేబీ, సుహాసిని, నగర పంచాయతీ కమిషనర్ జగన్నాథం, పి ఆర్ ఏ ఈ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాజేష్, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇన్చార్జి మెడికల్ ఆఫీసర్ పవన్ కుమార్, టిడిపి నాయకులు వాసుదేవ రెడ్డి, నాగిరెడ్డి,ఖాదర్ భాష, దివాకర్ రెడ్డి,కంకర సుబ్బారెడ్డి, ఎల్లారెడ్డి జంపాల నరసింహారెడ్డి, దాదిరామయ్య. రెడ్డి కరీం. మాజీ జడ్పిటిసి సభ్యుడు మస్తానయ్య,పల్లె రామ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## పోరుమామిళ్ల పట్టణ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలి: సిపిఐ డిమాండ్



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణానికి డివైడర్ రోడ్డు పనులు, శాశ్విత త్రాగునీరు, స్మశాన స్థలము, ఏర్పాటు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల సమితి బృందంతో మండల సర్వసభ సమావేశంలో శుక్రవారం అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కేశవ, జాకోబ్‌లు మాట్లాడుతూ కడప టు అమరావతికి వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్నపోరుమామిళ్ల పట్టణం రోజు రోజుకు అభివృద్ధి చెందుతుందన్నారు. పట్టణంలో మనిషి చనిపోతే పాతి పెట్టడానికి సరైన స్మశానాలు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. 10 ఎకరాల స్మశాన స్థలం కేటాయించాలని, త్రాగునీటికి శాశ్వత పరిష్కారం కోసం బ్రహ్మ సాగర్ నుండి పైపులైన్ ద్వారా నీరు అందించాలన్నారు. పోరుమామిళ్ల మరియు రంగసముద్రం పంచాయతీలలో పబ్లిక్ సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలన్నారు. పోరుమామిళ్ల పట్టణంలో నిలిచిపోయిన రోడ్డు డివైడర్ పనులు ప్రారంభించి పట్టణ ప్రజలకు ట్రాఫిక్ సమస్యను రాకుండా చూడాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల ఆనుకొని మైదుకూరు ప్రధాన రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చాలన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల హద్దులు ఏర్పాటు చేసి, ప్రహరీ ఏర్పాటు చేయాలన్నారు. నాయకులు, అధికారులు సమస్యలపై సమగ్ర విచారణ చేసి కలెక్టర్ కు నివేదిక పంపించి పట్టణానికి రూ.200 కోట్ల నిధులు వచ్చే విధంగా సహకరించాలన్నారు. ప్రభుత్వ హాస్పిటల్‌లో వైద్యులు, నర్సుల కొరతను తీర్చి ప్రజలకు వైద్యం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు చెన్నయ్య, ఫిరోజ్, మండల నాయకులు, పీరయ్య, శ్రీనివాసులు,, షాహిదా, గురమ్మ, జ్యోతి, బాలమ్మ, అదెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మలేరియాను శాశ్వతంగా నిర్మూలించాలి

### ప్రపంచ మలేరియా దినోత్సవం




**ముదునూరు మేజర్‌న్యూస్:** మలేరియా వ్యాధిని శాశ్వతంగా నిర్మూలించేందుకు వైద్యాధికారి సిబ్బంది కృషి చేయాలని ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రభుత్వ వైద్యులు శ్రీకాంత్, నాగార్జున లు పేర్కొన్నారు ప్రపంచ మలేరియా దినోత్చవం సందర్భంగా ఇక్కడి ల్యాబ్ టెక్నీషియన్ జాసన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగిందని, ఈ సందర్భంగా వైద్యాధి కారులు శ్రీకాంత్, నాగార్జున్‌లు మాట్లాడుతూ మలేరియా వ్యాధిని శాశ్వతంగా నిర్మూలించేందుకు తగు చర్యలను చేపట్టాలని సూచించడం జరిగిందని ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి యల్.యం కాంపౌండ్, 6వ వార్డ్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. మలేరియా వ్యాధి ని పూర్తి గా కంట్రోల్ చేయాలని, డ్రై డే, ఫ్రైడే కార్యక్రమమును ప్రతి శుక్రవారం విజయవంతం చేయాలని, దోమ గుడ్లను పూర్తిగా నిర్మూలన చేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మలేరియాను శాశ్వతం నిర్మూలించాలని ఇక్కడి వైద్య సిబ్బందిని, ఆదేశించడం జరిగిందన్నారు. దోమ కాటు నుండి రక్షించు కోవడానికి దోమ తెరలు తప్పకుండ ఉపయోగించు కోవాలని, వేప ఆకు పొగ వేసుకోవాలని, డ్రైనేజీ కాలువలలో మురికి నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, వైద్య సిబ్బంది, తెలియజేయడం జరిగింది అన్నారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే పంచాయతీ అధికారులకు తెలియజేయాలని, కమ్యూనిటీ హెల్త్ అధికారి ప్రసాద్ యాదవ్ వైద్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు, తెలిపారని వివరించారు. నీరు నిల్వ ఉన్న నీటి గుంతలలో అబేట్ ద్రావణం పిచికారీ చేయాలని సూచించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ప్రసాద్ యాదవ్, హెల్త్ సూపర్ వైజర్స్ శోభా కుమారి, రామారావు, వైద్య సిబ్బంది ఇందిరమ్మ, ఓబులేష్, ఆశా కార్యకర్తలు, విద్యా ర్థులు, 6వ వార్డ్ గ్రామ ప్రజలు పాల్గొన్నట్లు ముద్దనూరు మండల ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## ప్రజల్లో మార్పుతో మలేరియాను అంతమొందించవచ్చు




**మైదుకూరు, మేజర్‌న్యూస్:** ప్రజలందరిలో మార్పు వస్తే మలేరియా అంతమవుతుందని జీవీ సత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుధా పేర్కొన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని డాక్టర్ సుధా ఆధ్వర్యంలో జీవీ సత్రంనందు శుక్రవారం మలేరియా దినోత్సవం ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ మలేరియా వ్యాధి దోమల ద్వారా వ్యాపించే ప్రబలమైన వ్యాధియని దీనిని సకాలంలో గుర్తించి సరైన చికిత్స తీసుకోవలెనని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ముప్పు ఏర్పడుతుందని ఇంట్లో ఇంటి పరిసరాల్లో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవలెనని. అలాగే దోమతెరలు, కాయిల్స్, మస్కిటో లిక్విడ్స్, పొడవాటి దుస్తులు ధరించడం మురికి నీటి పై వేస్ట్ ఆయిల్ చల్లడం ఇలాగ ప్రజలందరిలో మార్పు వస్తే మలేరియా అంతమవుతుందని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ బి.నర్సింహారెడ్డి , ఎంపీహెచ్ఈఓ వెంకటరమణ, హెల్త్ సూపర్వైజర్ నవనీతమ్మ, ఆరోగ్యకార్యకర్తలు, ఆశాకార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఉగ్రవాద దాడిని ఖండిస్తూ 26న జరిగే ర్యాలీ జయప్రదం చేయండి

### ప్రజా సంఘాల ఐక్యవేదిక పిలుపు

**చెన్నూరు, మేజర్‌న్యూస్:** జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో ఉగ్రవాదులు 26 మందిని కిరాతకంగా కాల్చిన సంఘటన దేశంలో అందరి హృదయాలను కలచివేసింది. దేశంలోని ప్రజలందరూ ఈ సంఘటనను ముక్తకంఠంతో ఉగ్రవాదులపై పిడికిలి బిగించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అందుకోసం పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని ఖండిస్తూ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో 26న సాయంత్రం ఐదు గంటలకు స్టేట్ గెస్ట్ హౌస్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు డాక్టర్ సి.ఓబుల్ రెడ్డి, డాక్టర్ రాజా వెంగళ్రెడ్డి, బి.లక్ష్మీ రాజా, డాక్టర్ ఫరూక్ ఇలియాస్ భాష, చంద్రశేఖర్, రవిశంకర్ రెడ్డి, వెంకట శివ, సుల్తాన్ నాజర్, కమురుద్దీన్, భాస్కర్, ఖలీమ్, కుమారస్వామి రెడ్డి, రామ్మోహన్, మనోహర్, జగదీశ్వర్ రెడ్డి, నరసింహారెడ్డి, రామకృష్ణారెడ్డి, నాజర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు రెడ్డి, లక్ష్మీదేవి, తస్లీమా, ప్రసాద్, డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో మేధావులు అభ్యుదయవాదులు ఉద్యోగులు ఉపాధ్యాయులు కార్మికులు పెన్షనర్లు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## ఐలమ్మ కాలనీలో నాకాబంది నిర్వహించిన పోలీసులు

### అర్బన్ సిఐ రాజగోపాల్



**బద్వేలు, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మైదుకూరు సబ్ డివిజనల్ ఆఫీసర్ జి. రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో బద్వేల్ అర్బన్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్, ఎస్సై లు సత్యనారాయణ, జయరామిరెడ్డి బి కోడూరు ఎస్సైరాజు బద్వేల్ రూరల్ ఎస్సై.శ్రీకాంత్ అట్లూరు ఎస్సై రామకృష్ణ మరియు సిబ్బందితో కలిసి బద్వేల్ టౌన్ లోని ఐలమ్మ కాలనీ, నందు గురువారం నాకాబంది నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ సీఐ ఆధ్వర్యంలో కాలనీలో నివాసముంటున్న పాత నేరస్తులు, రౌడీ షీటర్ ఇండ్లలో తనిఖీ చేసి ఏమైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా కాలనీ చుట్టూ పరిసర ప్రాంతాలలో ఎవరైనా మట్కా మరియు గ్యాంబ్లింగ్, అక్రమంగా గంజాయిని విక్రయిస్తున్న వారి గురించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అ కాలనీ పరిధిలో కొత్త వ్యక్తులు ఎవరైనా వచ్చిన ఏదైనా సమాచారం ఉన్న యెడల పోలీసులకు 112 ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందజేయా లన్నారు. నాగ బంద్ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జీవితంలో ప్రతి ఫేర్‌వెల్ ఒక కొత్త ప్రారంభానికి నాంది



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** జీవితంలో ప్రతి ఫేర్‌వెల్ ఒక కొత్త ప్రారంభానికి నాంది అని సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మం డలంలోని లింగాపురంలో ఉన్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం బి.టెక్ ఫైనలియర్ విద్యార్థులకు థర్డ్ ఇ యర్ విద్యార్థులు వీడ్కోలు సమావేశం ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో కరస్పాడెంట్ వీరక ల్యాణ్ రెడ్డి మాట్లాడుతూ జీవితంలో ప్రతి ఫేర్‌వెల్ ఒక కొత్త ప్రారంభానికి ద్వా రం అని మీ భవిష్యత్తును మంచిగా మలుచుకోవాలని అన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇప్పటి వరకు మీ జీవితం మీ తల్లితండ్రుల మీద ఆధారపడి కొన సాగిందని, ఇక మీదట ఆలా కాకుండా మీ మీద ఇతరులు ఆధారపడి విధంగా మంచి ఉద్యోగాలు లేదా ఏదైనా ఇతర రంగములో నిలదొక్కవాలని అన్నారు. చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి మాట్లాడుతూ సీనియర్లకు జూనియర్లు ఫెరెవెల్ డే నిర్వహించడం చాల సంతోషంగా ఉందని, ప్రతి ఒక్కరు మంచి స్థాయిలో స్థిరపడి కళాశాలకు, తల్లితండ్రులకు గౌరవము తెచ్చిపెట్టాలని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్, హెచ్.ఓ.డి లు మాట్లాడుతూ ఈ నాలుగు సంవత్సరాలలో మీకు వచ్చిన అవకాశాలు, మీరు ఎదుర్కొన్న సవాళ్లు నేటి సమాజములో వివిధ రం గాలలో ఒక్కొక్కరి ఆలోచన విధానము ఒక్కో మాదిరిగా ఉంటుందని, సమ న్వయపరుచుకొని మంచి స్థాయికి ఎదగాలని అన్నారు. ఫైనలియర్ విద్యార్థి సుమంత్ మాట్లాడుతూ ఎస్సారైటీ కళాశాలలో నేను డిప్లొమా మరియు బి.టెక్ పూర్తి చేసుకున్నానని ప్రతి ఒక్కరు స్వయంగా ఆలోచనతో అభివృద్ధి చెందాలని, ఎస్సారైటీ కళాశాలకు మంచి పేరు తెస్తానని ఈ సందర్భంగా అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సీనియర్లు జూనియర్లు నృత్యాలు, పాటలతో సందడి చేశారు.

## భూ ఆక్రమణదారులకు వత్తాసు పలుకుతున్న రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలి



**కాశినాయన, మేజర్‌న్యూస్ :** శ్రీ అవధూత కాశి నాయన మండలం సావిశెట్టిపల్లె గ్రామ పొలం సర్వే నెంబర్ 1122 లో వందల సంవత్సరాల నివాసముంటున్న పెద్దలపల్లె చిన్నప్ప భూమిని బ్రహ్మంగారిమఠం మండలం లింగాలదిన్నె పల్లె గ్రామానికి చెందిన సుంకర రజిని అనే వ్యక్తి దొంగ పట్టాలు సృష్టించి అక్రమంగా ఆన్లైన్లో నమోదు చేసుకున్న ఆమెకు వత్తాసు పలుకుతున్న కాశినాయన మండలం రెవెన్యూ అధికారులు పై చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు.. ఈ సమస్య కోర్టులో ఉందని ఈ భూమిని సర్వే చేయకూడదని అడ్వకేట్ ద్వారా లేక పంపిన రెవెన్యూ అధికా రులు ఎవరి మాట లెక్కచేయకుండా మండల సర్వేయర్ ఆంజనేయులను సర్వేకు వెళ్లాలని ఆదేశించడం సరికాదన్నారు.. వెంటనే వారిపై చర్యలు తీసుకోకపోతే తమ కుటుంబమంతా ఆత్మహత్య చేసుకుంటామని వారు హెచ్చరించారు.. తమ పేర్లను రికార్డులలో తొలగించి అక్రమంగా వారి పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందని వారు ఆరోపించారు.. అలాంటి వారిపై చర్యలు తీసుకోకుండా వారికి మద్దతు పలుకుతున్న రెవెన్యూ అధికారులపై జిల్లా ఉన్నత అధికారులు చర్యలు చేపట్టాలని వారు అన్నారు.. కోర్టును సైతం లెక్కచేయకుండా సర్వే నిర్వహిస్తున్నారు అంటే రెవెన్యూ అధికారులకు లక్షల రూపాయలు ముట్ట చెప్పినట్లు తెలుస్తోందని వారు ఆరోపించారు.. సుంకర రజిని, భర్త నాగేంద్ర రెడ్డి అనే వ్యక్తి దళితుల భూములను టార్గెట్ చేస్తూ వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.. దళితులమని తమను అధికారులు లెక్క చేయడం లేదంటూ వారు వాపోతున్నారు.. వెంటనే రెవెన్యూ అధికారుల పై మరియు భూ ఆక్రమణకు పాల్పడిన సుంకర రజిని నాగేంద్ర రెడ్డి అనే వ్యక్తులపై సమగ్ర విచారణ చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి సేవలో అడిషనల్ డైరెక్టర్, ఢిల్లీ ఐఎస్ఎస్ సుభాష్ చంద్ర మాలిక్



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలోని జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారిని అడిషనల్ డైరెక్టర్ ఢిల్లీ ఐఎస్ ఎస్ సుభాష్ చంద్ర మాలిక్, డైరెక్టర్, ఐఎస్ఎస్, జడ్ఓ బెంగళూరు హరీస్వారాన్ కడప అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, దర్శించుకున్నారు. వీరికి మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదం అందజేశారు. మే నెలలో 7,8 తేదీల్లో జరిగే శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహెూత్సవాలకు రావాలని పిట్ పర్సన్ శంకర్ బాలాజీ వారిని కోరారు. వీరి వెంట రెవెన్యూ డిప్యూటీ తాసిల్దార్ జాన్సన్, వీఆర్వో సుధాకర్ రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యం

**జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్**

**సిబ్బంది సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత**



**కడప ప్రతినిధి-మేజర్‌న్యూస్:** పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు 'గ్రీవియన్స్ డే' నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు, ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది బదిలీలు, వ్యక్తిగత, స్పౌస్, చిల్డ్రన్స్ మెడికల్ సమస్యల గురించి జిల్లా ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ స్వయంగా సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు. ఫిర్యాదుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత జిల్లా పోలీసు కార్యాలయ అధికారులను ఆదేశించారు.

## కత్తితో దాడి చేసిన వ్యక్తి అరెస్ట్ చేసి కోర్టుకు తరలింపు

**14 రోజుల రిమాండ్ విధించిన న్యాయమూర్తి**

**అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ**



**బద్వేల్, బద్వేలు :** బద్వేల్ అర్బన్ పోలీసు స్టేషన్ పరిధిలోని 23వ తేదీ బద్వేల్ టౌన్ లోని నెల్లూరు రోడ్ లోని భారత్ పెట్రోల్ బంకు వద్ద వ్యక్తిపై కత్తి తో దాడి చేసి గాయాలు కలగజేసిన ముద్దాయి గగ్గుటూరు సయ్యద్ దస్తగిరి వయసు 54 సంవత్సరాలు తండ్రి చిన్న కాసిం సుందరయ్య కాలనీ రామాంజనేయ పురం కడప టౌన్. ఈ రోజు డి.ఎస్.పి.రాజేంద్రప్రసాద్ పర్యవేక్షణలో అర్బన్ సిఐ రాజ గోపాల్ బద్వేల్ అర్బన్ పోలీసు స్టేషన్ ఎస్సై సత్యనారాయణ కత్తితో దాడికి పాల్పడిన వ్యక్తిని ఈ రోజు అరెస్టు చేసి కోర్టు నందు హాజరపరచగా సదరు ముద్దాయికి 14 రోజులు రిమాండ్ విధించిన నిమిత్తం కడప సెంటర్ జైల్ పంపడమైనది తెలిపారు.

## పహాల్గవ్‌లో జరిగిన ఉగ్రదాడికి నిరసనగా బీజేపీ ర్యాలీ



చాపాడు, మేజర్‌న్యూస్ : కాశ్మీర్ లోని పహాల్గావ్ నందు పాక్ ప్రేరేపిత టిఆర్ఫ్ ఉగ్రవాదులు అమాయక హిందువులపై జరిగిన దాడిని నిరసిస్తూ చాపాడు హైవే నందు మండల బీజేపీ పార్టీ తరుపున కొవ్వొత్తులతో ర్యాలీ నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి లక్ష్మయ్య, బిజెపి మండల అధ్యక్షుడు లింగం దిన్నె చిన్నగోపాల్ రెడ్డి,, మాజీ మండల అధ్యక్షులు బొగ్గుల చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లోమడ సుబ్బారాంరెడ్డి, మండల ఉపాధ్యక్షులు గురు మహేశ్వర్ రెడ్డి, కోదండ రామయ్య అలాగే పల్లోలు యువ శక్తి సంఘం కార్యదర్శి రామకృష్ణ, రమణయ్య, బిజెపి కార్యకర్తలు హిందూ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పహాల్గావ్ ఉగ్రదాడిని వ్యతిరేకిస్తూ వాసవి అపార్ట్‌మెంట్‌లో కొవ్వొత్తులతో నిరసన...!

**పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు**



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** జమ్ము కాశ్మీర్‌లోని పహల్గావ్ ఉగ్ర దాడిని వ్యతిరేకిస్తూ అసువులు బాసిన బాధితులకు అశ్రునివాళ్లను అర్పిస్తూ బద్వేల్ వాసవి అపార్ట్మెంట్లో పలువురు కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమాన్ని శ్రీ వాసవి అపార్ట్మెంట్ అధ్యక్షులు పివిఎన్ ప్రసాద్ సెక్రెటరీ తుమ్మలపెంట సురేష్ బాబు ట్రెజరర్ దొంతంశెట్టి కిషోర్ కుమార్, అడ్వకేట్ పత్తి నాగేంద్రప్రసాద్, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కే,వీ సుబ్బారావు, వాసవి క్లబ్ అధ్యక్షులు సిద్దయ్య, వనిత క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి, తో పాటు పలువురు మహిళలు కొవ్వొత్తుల పట్టుకుని పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ నిరసన చేపట్టినారు అనంతరం వారు మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని అనిచివేసే విషయంలో మన ప్రధాని నరేంద్ర మోడీకి భారతీయులందరూ పూర్తి మద్దతు ఉంటుందని వారు తెలిపారు, అనంతరం మృతి చెందిన పలువురికి వారు నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో ముచ్చర్ల సుధాకర్ రావు పత్తి మురళి కృష్ణ బెస్తవేముల సుబ్బారావు ఎస్వి సుబ్బారావు, ముచ్చర్ల సుజాత, తుమ్మలపెంట జయప్రదాదేవి, నీలిమ, కొప్పర్తి పరమేశ్వరి, కుప్పం శర్వాణి, సముద్రాల పద్మావతి, పత్తి హేమలత, చాటకొండ లక్ష్మి, చిన్ని లక్ష్మి, మేడ జ్యోతి, తోపాటు పలువురు వాసవి అపార్ట్మెంట్ సభ్యులు పాల్గొన్నారు.

## పహల్గాం దాడులకు నిరసనగా.. భారీ నిరసన ర్యాలీ

**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్**

పహల్గాంలో వాదులు జరిపిన కాల్పులకు నిరసనగా కడప నగరంలో భారీ నిరసన ర్యాలీ జరిగింది. శుక్రవారం సాయంత్రం హిందూ జేఏసీ ఆధ్వర్యంలో ప్రారంభం అయిన హిందూ వాదుల నిరసన ర్యాలీ..కోటిరెడ్డి కూడలి నుంచి ఏడు రోడ్ల కూడలి వరకు సాగింది. వేలాది మంది హిందువులు తరలివచ్చి ప్రదర్శనలో పాల్గొన్నారు. భారత్ మాతకు జై నినాదాలతో పట్టణ వీధులు మారుమోగాయి. స్వచ్ఛందంగా ర్యాలీ లో జాతీయ జెండాలతో పాల్గొన్న విద్యార్థులు, ప్రజలు, హిందూ వాదులు, ధార్మిక సంఘాలు, అర్చకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 7 రోడ్ల వరకు సాగిన ప్రదర్శన.. అనంతరం అక్కడ కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎక్కడా ఎటువంటి ఇబ్బందులూ లేకుండా నగర పోలీస్ యంత్రాంగం భద్రత ఏర్పాటు చేశారు.

## రెండవ దక్షిణ కాశీలో.. ప్రారంభమైన వార్షిక బ్రహ్మోత్సవాలు



**వల్లూరు,మేజర్‌న్యూస్:** ప్రసిద్ధిగాంచిన మహా పుణ్య క్షేత్రంగా రెండవ దక్షిణ కాశీగా వెలగొందుతున్న శ్రీ కామాక్షి సమేత వైద్య నాదేశ్వర స్వామి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వాముల వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం సాయంత్రం అంకురార్పణంతో ప్రారంభమయ్యాయి, అంకురార్పరణం బ్రహ్మోత్సవాల్లో ముందు ధ్వజారోహణానికి ఒకరోజు ముందు చేసే పవిత్రమైన కార్యక్రమం ఇది బ్రహ్మోత్సవాలకు శుభా రం భంగా భావిస్తారు, ఈ రెండు ఆలయాల్లో అంకురార్పణం పూజా కార్యక్రమాలు ఘనంగా మొదలయ్యాయి, ఈ వార్షిక బ్రహ్మోత్సవాల్లో శివకేశవులను దర్శించుకున్న వారికి అశ్వమేధ యాగము నూరు మార్లు చేసిన ఫలితం వచ్చునని స్థలపురాణం చెబుతోంది, భక్తులందరూ స్వామివార్లను సేవించి తరించాలనే సంకల్పం 26న శనివారం రాత్రి రెండు ఆలయాల్లో ధ్వజారోహణం హంస వాహనం ధ్వజారోహణం తిరుచ్చి వాహనం ఈనెల 30న బుధవారం అక్షయ తృతీయ నంది వాహనం పూలంగి సేవగరుడ వాహనం మే 1 గురువారం రెండు ఆలయాల్లో ఉదయం సాయంత్రం కళ్యాణోత్సవం మే 2న శుక్రవారం రెండు ఆలయాల్లో ఉదయం సాయంత్రం రథోత్సవం మే 4న ఆదివారం తీర్థవాది ద్వజవరోహణం త్రిశూల స్నానం రావణేశ్వర వాహనం తీర్థవాది ద్వజావరోహణం చక్రస్నానం పుష్పయాగంతిరుచ్చి వాహనంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి..

## దళితుల భూమిని ఆక్రమించు కున్న భూస్వాముల పై చర్యలు తీసుకోవాలి

**ఏ.పీ. దళిత వేదిక రాష్ట్ర అధ్యక్షులు డిమాండ్**



**కాసినాయన మేజర్‌న్యూస్ :** కాశీనాయన మండలం లోని వద్దమాను గ్రామానికి చెందిన ఈరి పుల్లమ్మ,(మాజీ సర్పంచ్)కి చెందిన వ్యవసాయ భూమిని కాశీనాయన మండలానికి చెందిన మురికూటి సుబ్బారెడ్డీ కుమారుడు చంద్రారెడ్డి తన రాజకీయ పలుకు బడి తో దళితుల భూమిని అక్రమించు కోవడానికి కుట్ర పూరితంగా ప్లాన్ చేసు కున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ విషయం విచారించేందుకు శుక్రవారం కాశినాయన మండలంలో భూసమస్యను విచారణ చేపట్టేందుకు ఆంధ్ర ప్రదేశ్ దళిత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లె ఎల్లయ్య ఆధ్వర్యంలో ఎన్ జి ఓ ప్రతినిధులు బాస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు యోహాను మరియు భూసమస్య బాది తులు ఈరి పుల్లమ్మా, ఏ. జ్ఞానమ్మ పౌలీనమ్మలు పాల్గొని దళితుల భూమిని దౌర్జనంగా అక్రమంగా భూములను ఆక్రమించుకొని ఆన్లైన్ నందు నమోదు చేసుకొని చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడి నందున వారిపై కఠిన చర్యలు తీసుకొని దళితులకు న్యాయం చేసేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలి దళితుల భూములను అక్రమ ఆన్లైన్ చేసిన వారిపై చట్టపరంగా కేసు నమోదు చేసి దళితుల భూములను వారికే కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమము లో దళిత నాయకులు బాదితులు పాల్గొన్నారు దళితుల భూమిని ఆన్లైన్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసులో ఆరుగురికి జరిమానా, ఒకరికి జైలు శిక్ష

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన ఆరుగురికి 10వేలు చొప్పున జరిమానా, ఒకరికి ఒకరోజు జైలు శిక్ష శుక్రవారం బద్వేల్ ఏజెసిజె కోర్టు జడ్జి ముఖేష్ కుమార్ విధించినట్లు పోరుమామిళ్ల ఎస్సై కొండారెడ్డి తెలిపారు.

# విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు రెంటాల చిన్న పుల్లయ్య నేత్రదానం



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణం జొన్న వెంకటయ్య వీధి కి చెందిన విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు రెంటాల చిన్న పుల్లయ్య (76) మరణించడంతో ఆయన భార్య వరదమ్మ, కుమారుడు పుల్లయ్య, కుమార్తె హరిత, కోడలు విజయ కుమారి, అల్లుడు శివకుమార్ నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు కి సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతుని నివాసం వద్దకు వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోయే నేత్రాలు దానం చేసి అంధత్వం తో బాధ పడుతున్న అంధుల కు చూపు ఇచ్చే బృహత్కార్యం కోసం కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు



మరణించిన 7093204537 లేదా 9966509364 లకు సమాచారం ఇచ్చి అంధ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు నేత్ర దానం చేసేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం లోని చలపతి, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ



చాపాడు మేజర్ న్యూస్ : ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా శుక్రవారం డాక్టర్ కావ్య మాధురి, డాక్టర్ ఓబులేసుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ చాపాడు మండలంలోని చాపాడు పిహెచ్సి పరిధిలో, చాపాడు పుర వీధులలో డాక్టర్ రాజేష్ కుమార్, డాక్టర్ శ్రీవాణి నక్కలదిన్నె పి హెచ్ సి పరిధిలో వి హెచ్‌సి లక్ష్మీపేట పరిధిలో కేతవరం గ్రామం లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ మహదేవ్ యాదవ్,ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య, సూపర్ వైజర్స్ బాబు రెడ్డి,టి.ప్రసాద్, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసీ అధికారి, స్టాఫ్ నర్సులు,ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ ఎల్‌టిపిగా లైసెన్స్ నమోదుకు దరఖాస్తు ఆహ్వానం

పురపాలక కమిషనర్ రాముడు



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పురప్రజలకు తెలియజేయునది ఏమనగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పుర పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ ఎం ఏ -యూ డి వారి ఆదేశాల మేరకు పులివెం దుల పురపాలక సంఘం పరిధిలో కొత్తగా లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ ఎల్ టి పి లైసెన్స్ పొందడానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తు లను ఆహ్వానిస్తున్నాము అని పురపాలక కమిషనర్ రాముడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన పత్రికాముకంగా తెలియజేస్తూ ఈ లైసెన్స్ ద్వారా అభ్యర్థులు మున్సిపల్ పరిపాలన శాఖకు సంబంధించిన డి పి ఎం ఎస్ ద్వారా ప్రజలకు ఆన్లైన్ లో భవన / లేఔట్ నిర్మాణ అనుమతుల కోసం అవసరమైన సాంకేతిక సేవలను అందించగలుగుతారు.

లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ ఎల్‌టిపి గా లైసెన్స్ నమోదు కొరకు అర్హతలు:

1. మూడేళ్ల ఆర్కిటెక్చరల్ అసిస్టెంటిప్ లేదా ఇంటర్మీడియట్ ఇన్ ఆర్కిటెక్చర్తో రెండేళ్ల అనుభవం (లేదా)
2. డిప్లొమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్ తో పాటు రెండేళ్ల అనుభవం (లేదా)
3. డిగ్రీ ఇన్ సివిల్ ఇంజనీరింగ్ (లేదా)
4. డిగ్రీ ఇన్ ఆర్కిటెక్చర్ / డిప్లొమా లేదా డిగ్రీ ఇన్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్.

పైన తెలిపిన అర్హతలు కలిగి ఆసక్తి గల అభ్యర్థులు ఎవరైనా వారి ఫోటో, క్వాలిఫికేషన్ అటెస్టెడ్ సర్టిఫికేట్ మరియు నిర్ణీత రుసుమును చెల్లించి మీ దగ్గరలో ఉన్న సచివాలయం నందు లేదా మున్సిపల్ కార్యాలయంలోని టౌన్ ప్లానింగ్ విభాగము నందు మీ దరఖాస్తును సమర్పించగలరని మున్సిపల్ పురపాలక కమిషనర్ రాముడు తెలిపారు.



# ఎంపీడీవో ముకుందా రెడ్డికి సన్మానం

ముద్దనూరు మేజర్ న్యూస్: ముద్దనూరు ఎంపీడీవో ముకుందా రెడ్డికి సన్మా నం జరిగింది. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంపీడీవో ముకుందా ఒడ్డిని, స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఈవో పీ ఆర్ డి వీరభద్రుడు, ముద్దనూరు ఎంపీడీవో కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పరిపూర్ణ అరుంధతి, ముద్దనూరు గ్రామపంచా యతీ కార్యదర్శి నరసింహులు ఘనంగా సన్మానించారు. శాలువాను కప్పి, మెమెంటోను అందించి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఖరీఫ్ ప్రణాళిక 2025 -26పై మండల స్థాయి సమావేశం




పెండ్లిమర్రి మేజర్ న్యూస్ ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్, వ్యవ సాయ అధికారి వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఆధ్వ ర్యంలో పెండ్లిమర్రి మండల వెలుగు ఆఫీస్‌లో ప్రకృతి వ్యవసాయ, వెలు గు, వ్యవసాయ శాఖ సిబ్బందితో కలిసి సమన్వయ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో ప్రకృతి వ్యవ సాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమార్ మాట్లా డుతూ ప్రకృతి వ్యవసాయ కార్యాచరణలో భాగంగా అన్ని శాఖలు కలసి సమన్వయంతో ప్రకృతి వ్యవసాయాన్ని ఏవిధంగా ముందుకు తీసు కెళ్లాలో కార్య చరణ రూపొందించి వాటికి అను గుణంగా ప్రకృతి వ్యవసాయం ముందు కు తీసుకెళ్లా లని తెలియ జేశారు. పి.ఎండి ఎస్, ఏటీఎం, గ్రేడ్, కాంపాక్ట్ బ్లాక్స్, గణ, ద్రవ జీవామృతం పై గ్రామస్థాయి ప్రణాళికలో భాగంగా విస్తృతంగా రైతులకు కల్పించాలని తెలియ జేశారు. మండలం వ్యవసాయ అధికారి ఓబులేసు మాట్లాడుతూ రసాయనాలు పురుగుమందులు విచ్చల విడిగా వాడటం ద్వారా వాతావరణం కలుషితమై మనం తీసు కుంటున్న నీరు గాలి చెడిపోయాయి వాటితో మన ఆరోగ్యాలు దెబ్బతినిపోవడం క్యాన్సర్, గుండె జబ్బులు, గర్భకోశ వ్యాధులు వస్తు న్నాయి ప్రకృతి వ్యవసాయం ప్రతి ఒక్కరు పాటించాలని అన్నారు. ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలలో మట్టి నమూనాలను సేకరించాలని తెలియ జేశారు. వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ బాలస్వామి మాట్లాడుతూ, ప్రతి ఒక్క రు కూడా ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్స హిం చి కిచెన్ గార్డెన్స్ వేసుకోవాలని మంచి ఆరోగ్యమైన ఆహారాన్ని అందరికీ అందిం చాలని తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయ మండల టీమ్ లీడ్ సందీప్ మాట్లాడుతూ ప్రస్తుత మండల ప్రకృతి వ్యవసాయ ప్రగతిని సమ స్థాయిలో ఖరీఫ్ ప్రణాళికలో భాగంగా చేసే కార్యక్రమాలను తెలియజేశారు. సమా వేశంలో ఉత్తమ ప్రకృతి వ్యవసాయ రైతులు రైతులు నాగేశ్వర్‌రెడ్డి, గౌతమ్‌ను సత్కరిం చారు. కార్యక్రమంలో అడిషనల్ డిపిఎం. వసంతకుమారి, మాస్టర్ ట్రైనర్ గంగిరెడ్డి, విఏఏ, వి.హెచ్‌ఎస్, విఓఏఎస్. యూనిట్ ఇన్ చార్జెస్, ఐసిఆర్‌పిఎస్ పాల్గొన్నారు.

# మేలు చేస్తామంటూనే స్థానికేతరులకు కాంట్రాక్టు పనులు

## మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

యర్రగుంట్ల మేజర్ న్యూస్ కూటమి ప్రభుత్వం రాగానే స్థానిక బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ఆయన అన్న కుమారుడు భూపేష్ రెడ్డిలు కలిసి సిమెంట్ పరిశ్రమలను ఆర్టిపిపి లోని ఫ్లాయస్ ను ధనార్జన కోసం లూటీ చేస్తున్నారు. దీనికి స్థానికులకు న్యాయం చేస్తామంటూ వారు ధన సంపాదనలో స్పీడ్ ఆఫ్ లూటీగా మారి దోపిడీ చేస్తున్నారని జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే డాక్టరు. సుధీర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతు భారతదేశంలో పాక్ టెర్రరిస్టులు పల్గాంలో కాల్పులు జరిపి భారతీయులను చంపడం బాధాకర మన్నారు. దీనికి ప్రభుత్వం ఏ చర్య తీసుకున్న మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి భూపేష్ రెడ్డిలు తమ స్వలాభం కోసం ఇక్కడ దోపిడీ చేయడానికి సిద్ధమైనారని అన్నారు. 2004లో ఎమ్మెల్యేగా ఆదినారాయణ రెడ్డి ఎన్నికయ్యారు. అప్పటినుంచి ఆయన ప్రజలకు ఏమి మేలు చేశారో అందరికీ తెలుసని అన్నారు. జమ్మల మడుగు తాలూకాలో స్పీడ్ ఆఫ్ లూటీకి వారు తెర లేపారని అన్నారు. అధికారం వచ్చి సంవత్సరం కావస్తున్న ఇప్పటికి ఏ పథకము అమలు చేయలేదని దుయ్యబట్టారు. వారు తప్పులు చేస్తూ ఆ తప్పులను వైఎస్ఆర్సిపి పై బురద చల్లుతున్నారని అన్నారు. గతంలో ఫ్లయాస్ కోసం ఆర్టీపిపి లో కాంట్రాక్టు పొందటానికి టిడిపి నాయకుడైన దివాకర్ రెడ్డితో ఘర్షణ పడ్డ విషయం అందరికీ తెలుసని అన్నారు. అలాగే తమ పార్టీ ఎంపీ అయినా సీఎం రమేష్ నాయుడు పై కూడా ఘర్షణ పడ్డ విషయం అందరికీ తెలుసని అన్నారు. కేవలము ధనార్ధన కోసమే పరిశ్రమలను టార్గెట్ చేస్తూ దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. గతంలో ఐసిఎల్ ఉన్నప్పుడు ఇదే ఆదినారాయణ రెడ్డి అప్పట్లో ఎమ్మెల్యే ఉండగానే ఉన్నప్పుడు కాంట్రాక్టు పనులు కమిషన్లు అందేవి అని అన్నారు. గతంలో 15 ఏళ్లగా ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు



ఒకసారి కూడా ఇలాంటి దారుణాలకు వడి కట్టలేదని అన్నారు. అల్ట్రాటెక్ గా మారిన తర్వాత ఇదే ఆదినారాయణ రెడ్డి తమ కాంట్రాక్టు పనుల కోసం పరిశ్రమలను ఇబ్బందులు పెట్టే స్తాయికి దిగజారారని ధ్వజమెత్తారు. గతంలో సిమెంట్ పరిశ్రమల స్థాపనకు మా కుటుంబం సుమారు 200 ఎకరాల భూమిని ఇచ్చారని గుర్తు చేశారు. స్థానికులు మా నిడిజీవ్వి వాసులకే ఉండాలని అన్నారు. అయితే మాకు ఒక లబ్ధి అయిన పొందామా అని ప్రశ్నించారు. స్థానికులకు మేలు చేస్తామంటూ కనీసం స్థానికులైన వారికి ఎవరికీ కూడా కాంట్రాక్టు గాని ఇన్చార్జులు గాని ఇవ్వలేదన్నారు. స్థానికేతర్లకు మాత్రమే అవకాశం కల్పిస్తూ స్థానికులకు మొండి చెయ్యి చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, వైఎస్ఆర్సిపి వ్యవసాయ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మేకల భాస్కర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు జయ రామకృష్ణారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు దాసరి సూర్యనారాయణరెడ్డి, కౌన్సిలర్లు మహమ్మద్ అలీ, ఎరికల రెడ్డి, పెన్నా రసీదు, ప్రశాంత్ పార్టీ నాయకులు వెంకట శివారెడ్డి, మాడిశెట్టి శివ, మాధవరెడ్డి, కేశవరెడ్డి పాల్గొన్నారు.

# లింగాలలో ప్రపంచ మలేరియా దినోత్సవం ర్యాలీ




లింగాల మేజర్ న్యూస్ ప్రపంచ మలేరియా దినోత్సవం ను పురస్కరించుకొని, లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కార్యక్రమం, ర్యాలీ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి డాక్టర్: సుభాషిణి మెడికల్ ఆఫీసర్, అధ్యక్షత వహించారు. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య హాజరై, మలేరియా వ్యాధి నివారణపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ జరగ్గా, అందులో వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్య కర్తలు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ర్యాలీలో దోమ కాటుకు గురి కాకుండా జాగ్రత్తగా ఉండాలి, దోమకాటు ఆరోగ్యనికి చేటు, మంచి నీటిలోనే దోమ గుడ్లలు పెడుతాయి, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి వంటి నినాదాలతో ప్రజల్లో చైత న్యం కలిగించబడింది. ఇంటింటికీ వెళ్లి మలేరియా లక్షణాలు, రోగనిర్ధారణ, నివారణ చర్యల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ సందర్భంగా డాక్టర్ సుభాషిణి మాట్లా డుతూ మలేరియా నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రతి ఇంట్లో శుభ్రత, నీటి నిల్వలపై జాగ్రత్తలు పాటించాలి. ఏ చిన్న లక్షణం కనిపించినా వెంటనే పరీక్షలు చేయించుకొని చికిత్స పొందాలి అని ప్రజలను కోరారు. కార్యక్రమములో సి.హెచ్.ఓ. శివరాం పిహెచ్ఎన్. కుసుమ కుమారి, సూపర్ వైజర్ హషియా బేగం, ల్యాబ్ టెక్నీషియన్ సురేష్ ఆరోగ్యకార్యకర్తలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ




చెన్నూరు మేజర్‌న్యూస్: చెన్నూరులో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్బంగా శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చెన్నారెడ్డి ఆధ్వ ర్యంగా మలేరియాపై అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మలేరియా అంతం మనతోనే అనే నినాదంతొ ప్రజలకు మలేరియాపై అవగాహనా కల్పించామన్నారు. అందరిలో మార్పు వస్తేనే మలేరియా అంతం అవుతుందని దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమతెరలు వాడుతూ మలేరియాను అరి కట్టేందుకుకృషి చేద్దామని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ చందన, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# మండల అభివృద్ధికి సహకరించండి

## నీటి సమస్య తలెత్తకుండా చూడాలి ఎంపీపీ తాహసిన్



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్లలోని స్త్రీశక్తి భవనంలో శుక్రవారం మండల అధ్యక్షురాలు తాహసిన్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. మొదటగా జమ్మూ కాశ్మీర్ పహల్గాం లో మరణించిన వారి ఆత్మ శాంతి కొరకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు మండల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అలాగే వేసవికాలం దృష్ట్యా మండలంలో ఏ గ్రామంలోనైనా నీటి సమస్య తలెత్తకుండా అధికారులు పరిష్కరించాలన్నారు. రెవిన్యూ అధికారులు ప్రజలను కార్యాలయం చుట్టూ తిప్పుకోకుండా ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలన్నారు. జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ రావు మాట్లాడుతూ అధికారులు ప్రతి ఒక్కరు సర్వసభ్య సమావేశానికి తప్పక హాజరు కావాలన్నారు. మండలం ఉపాధ్యక్షుడు సీఎం భాష మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశంలో అధికారులు సమస్యలను ప్రస్తావించాలన్నారు. కానీ కొంతమంది అధికారులు సమావేశానికి డుమ్మా కొట్టడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. డుమ్మా కొట్టిన అధికారుల జాబితాను ఉన్నతస్థాయి అధికారులకు పంపిస్తామన్నారు. కొందరు స్వార్ధపరులు మలకత్తువ ను ఆక్రమించడం జరిగిందని ఈ విషయాన్ని గతంలో రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకవెళ్లినను ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు ప్రజలకు ఉపయోగపడే మలకత్తువ ను పరిశీలించి ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలో ఏ గ్రామంలోనైనా నీటి సమస్య ఉంటే ప్రజా ప్రతినిధులు గాని, అధికారులు గాని తమ దృష్టికి తీసుకువస్తే తక్షణ పరిష్కారం చేస్తామన్నారు. రంగసముద్రం ఎంపిటిసి కల్వకూరి రమణ మాట్లాడుతూ కమ్మవారి పల్లెలో నీటి సమస్య ఉందని అక్కడ బోరు వేయించాలని, అలాగే విద్యుత్ స్తంభాలు పాత పడ్డాయని వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయనున్నారు. పోరుమామిళ్ల సర్పంచ్ యనమల సుధాకర్ మాట్లాడుతూ బంగ్లాలో వాటర్ ట్యాంక్ కు నీటి సరఫరా లేదని అక్కడ బోరు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణారెడ్డి, డిప్యూటీ తహసిల్దార్, మండల ఉపాధ్యక్షుడు చేన్నూ రాజశేఖర్, మండల కో ఆప్షన్ నెంబర్ అల్లా, వైద్య అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, అలాగే ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదులను కాశ్మీర్ కొండల్లో ఉరితీయాలి

## మండల ముస్లిం మత పెద్దలు




దువ్వూరు, మేజర్ న్యూస్ : ఉగ్రవాదులను కాశ్మీర్ కొండల్లో ఉరి తీయాలి అని దువ్వూరు మండల ముస్లిం మత పెద్దలు తెలిపారు. యావత్ ప్రపంచం గుర్తు పెట్టుకునే విధంగా వారికి శిక్ష పడాలి. ‘దేశంలో కులమతాలకతీతంగా ప్రతి ఒక్కరూ సంతోషంగా గడపాలి, భారతదేశంలో పుట్టాం భారతదేశంలో పెరిగా భారత మట్టిలో కలిసిపోతాం భారతదేశ ముస్లిం లుగా మిగిలిపోతాం. అమాయకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను తరిమివేయాలి కఠినంగా శిక్షించాలి. ఉగ్రవాదుల దాడుల్లో మరణించిన వారు 28మంది కాగా అందులో వారికి సహకారాలు అందించినవారు 15 మంది ముస్లింలు చనిపోయారు. దువ్వూరులోని అన్ని మసీదులకు చెందిన వారు ర్యాలీలుగా ఏర్పడి దువ్వూరు నడిబొడ్డున మానవహారం ఏర్పాటు చేసి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. కార్యక్రమము దువ్వూరు ప్రధాన మసీదు మౌలానా అబ్దుల్ కరీం, బిలాల్ మస్జిద్ ఇమామ్ సాబ్ ఆఫీసాబ్ ఆరిఫ్ హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించగా గ్రామ ముస్లిం సోదరులు అందరూ పాల్గొన్నారు.

# జాతీయ మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ




పెండ్లిమర్రి, మేజర్ న్యూస్. నందిమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ వినయ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఏప్రిల్ 25వ తేదీన జాతీయ మలేరియా దినోత్సవము సందర్బంగా ర్యాలీ నిర్వహించారు మలేరియా వ్యాది ఆడ ఏనాఫిలిస్ దోమ ద్వారా వస్తుందని మురికి నీటి కుంటలో ఎక్కవ నివసిస్తుందని నీరు నిలువ ఉన్నచోట అబేట్ ద్రావనం తో పిచికారీ చేయించడము వలన లార్వా దశ లోనే నియంత్రించవచ్చని, ఇండ్లలో మలాతీ యన్ తో స్ప్రే చేయించడము వలన దోమలను చంప వచ్చని తెలిపారు.దోమ పుట్ట కూడదు దోమ కుట్ట కూడదు, దోమ తెరలు వాడాలని, వేపాకుతో సాయంత్రం పూట పొగ వేసుకోవాలని ర్యాలీలో నినా దాలు చేశారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం ద్వారా తొట్లు, బాణలు, డ్రమ్ములు, టైర్స్ కూలర్స్,శుభ్రము చేసుకోవా లని తెలిపారు. మలేరియాపై అవగాహన కల్పిస్తే మలేరియా అంతం మనతోనే అనే నినాదంతో పనిచేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజ శేఖర్, ఎమ్‌పి హెచ్‌ఓ రామప్రతాప్, పిహెచ్ఎన్ మార్గరేట్, ఎమ్‌పి హెచ్ ఎస్ రవీంద్రనాథ్, వెంకట సుబ్బమ్మ, ఎంపీహెచ్ఎలు సుబ్బా రామయ్య, సుబ్బయ్య, ఏఎన్ ఎమ్‌లు అంజన, జయకుమారి, సంధ్య, రేవతి, మేరీ, వసంత, స్వరూప, సుహాసిని, స్టాఫ్ నర్స్ రేణుక, ఫార్మా సిస్ట్ నీరజ,ఎల్ టి రేష్మా పాల్గొన్నారు..

# అయోమయ పరిస్థితిలో కొత్త పెన్షన్ దారులు

## పెన్షన్లపై అధికారులు, నాయకులు పూర్తి వివరణ ఇవ్వాలి

## 32వ వార్డు కౌన్సిలర్ మూలి మహేశ్వర్ రెడ్డి



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ కూటమి ప్రభుత్వం కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకోమని చెప్పడం శుభపరిమాణం అని 32 వ వార్డు కౌన్సిలర్ బ్రాహ్మణపల్లె మహేశ్వరరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వదిలిన అప్లికేషన్ లో పేర్కొన్న ప్రకారం 1.12.2023 నుండి 31 .10.2024 మధ్యలో మరణించిన వారి భార్యకు మాత్రమే పింఛనుకు అప్లై చేసుకోవడానికి అవకాశం ఇచ్చారు అన్నారు. అంటే 1.12.23 ముందు అంటే 23 నవంబర్‌లో గానీ అక్టోబర్‌లో గాని భర్త చనిపోతే వారి భార్యలకు ఇప్పుడు అప్లై చేసుకోవడానికి వీలు లేకుండా జీవో ఇవ్వడం జరిగింది అన్నారు. అంటే భర్తలు మరణించిన వారి భార్యలకు పింఛను ఇవ్వరా అర్హత ఉంటే పింఛను ఎవరికైనా ఇవ్వాలి కదా అన్నారు. అంతేగాని ఈ డేట్ నుంచి ఈ డేట్ మధ్యలో మాత్రమే చనిపోయిన వారికి మాత్రమే వారి భార్యలకు మాత్రమే పింఛన్ ఇస్తాము మిగతా వారికి ఇవ్వము అనడంలో అర్థం ఏమిటో అర్థం కావడంలేదని ఆయన అన్నారు. మేధావులు, అధికారులు, రాజకీయ నాయకులు, దీని గురించి కొంచెం ఆలోచించాలని ఆయన అన్నారు. మేము పింఛన్ ఇస్తున్నాము అని డబ్బా కొట్టుకోవడం కాదు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛను వచ్చేలా సచివాల సిబ్బందికి తగు సూచనలు ఇవ్వాలని కోరుచున్నాము అన్నారు. ఎవరికైనా దీనిమీద సలహాలు ఉంటే ఇవ్వండి మాకైతే అర్థం కావట్లేదు ఇదేం మతలబో అర్థం కాక పల్లెల్లో రచ్చ బండ దగ్గర తలలు పీక్కుంటున్నారు అన్నారు. కూటమి ప్రభుత్వంలో పనిచేస్తున్న అధికారుల్లారా ,కూటమి నాయకుల్లారా ఇందులో ఏ పార్టీకి సంబంధం లేదు భర్త పోయి ఒంటరి మహిళలకు పింఛన్ ఇచ్చి ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పలానా టైంలో మీ భర్త చనిపోయాడు కాబట్టి మీకు పెన్షన్ ఇవ్వము అని చెప్పడం ఎంతవరకు సంస్కారము అని కూటమి నాయకులు, అధికారులు ఒక్కసారి ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే మీ పిల్లలను చేర్పించండి

### యూటీఫ్ కార్యదర్శి బాలజోజి




కలసపాడు మేజర్ న్యూస్: కలసపాడు మండలంలోని మహానందిపల్లె, నల్లగొండుపల్లి, హృదయపేట గ్రామాల్లోని తల్లితండ్రులను చైతన్యపరుస్తూ ప్రభుత్వ బడులలో మీ పిల్లలను చేర్పించి, ప్రభుత్వ బడులను బలోపేతం చెయ్యండి అని యూ టీ ఫ్ జిల్లా కార్యదర్శి ఈరి.బాలజోజి కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివిన పిల్లలకు భవిష్యత్తు ఉంటుంది అని కరపత్రాలను పంచారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జి.బాలఓబయ్య ప్రధాన కార్యదర్శి ఎస్. సుమన్ , ఎన్. జయకుమారి స్వచ్ఛంధ కార్యకర్తలు ఎస్. రాయప్ప టడీలర్ఊ, ఎమ్. సుధాకర్ పాల్గొనడం జరిగినది.

## మలేరియా అంతం మనతోనే : డాక్టర్ సురేష్ బాబు

దువ్వూరు, మేజర్ న్యూస్ : దువ్వూరు గ్రామంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ హేమలత, డాక్టర్ వికసిత ఆధ్వర్యంలో మలేరియా అంతం మనతోనే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి మూడు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ వికసిత, డాక్టర్ హేమలత లు మాట్లాడుతూ ప్రపంచ మలేరియా దినోత్సవం ఏప్రిల్ 25న ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు.డ్రై డే ఫ్రైడే" అంటే ప్రతి శుక్రవారం నిర్వహించే ఒక ప్రత్యేక కార్యక్రమం. ఇది ముఖ్యంగా దోమల ద్వారా వచ్చే వ్యాధుల నివారణ కోసం ప్రజలకు అవగాహన కల్పించడం మరియు నీటిని శుభ్రంగా ఉంచడం ద్వారా వ్యాధులు వ్యాపించ కుండా చూడటం లక్ష్యంగా ఉంటుంది మలేరియా వ్యాధి నిర్మూలన, ప్రజలలో ఈ వ్యాధి పట్ల అవగాహనా కలిపించడం ఈ దినోత్సవ ముఖ్యోద్దేశ్యంకూలర్లు,నీటి ట్యాంకులు వంటి వాటిలో నీరు నిల్వ ఉంచవద్దు.ఇంట్లో ని పాతరోళ్ల లో నీరు నిండితే అక్కడ మట్టితో నింపండి. వీదులల్లో మురికి నీరు నిలిచినచో ఆ నీటిలో కిరోసిన్ పిచికారీ చేయండి. దీని వల్ల దోమలు పుట్టవు.మీ శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులను ధరించండి.అధిక జ్వరం , వణుకు వస్తుంటే వెంటనే వైద్యుడిని సంప్రదించండి.ఎప్పుడూ దోమతెరను ఉపయోగించాలి.మీరు ఆరుబయట లేదా ఎక్కడైనా బహిరంగంగా నిద్రిస్తున్నట్లయితే, పడుకునేటప్పుడు దోమతెరను ఉపయోగించండి.



ఇంటి చుట్టూ నీరు పేరుకుపోకుండా, ఇంటి చుట్టూ పేరుకుపోయిన నీటిని తొలగించాలి. పరివాహక ప్రాంతాల్లో మురికి నీరు, నిల్వ ఉన్న నీరు, ఇళ్ల పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని పరిశీలించి, దోమల లార్వాను గుర్తించి నిర్మూలిస్తామని, స్థానికులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. స్థానికంగా జ్వరాలు, ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించి వారికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ విజయకుమారి, ఆరోగ్య విస్తరణ అధికారి రాజగోపాల్, హెల్త్ సూపెర్వై సోర్ సువర్ణ, శాంతకుమారి, శివగంగరాజు, వీరాంజినేయులు, మరియు ఆసుపత్రి సిబ్బంది ఏఎన్ఎం ఆశా వర్కర్లు పాల్గొన్నారు

## ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య..!

### అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర నాయకులు

దువ్వూరు, మేజర్ న్యూస్: పహల్గామ్ ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య అని అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర నాయకులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, పొన్నపురెడ్డి శకుంతల రెడ్డి, మురికూటి రామ భూపాల్ రెడ్డి, వి. రాజశేఖర్ రెడ్డి లు శుక్రవారం వేరు వేరు ప్రకటనలో పేర్కొన్నారు. పహాల్గామ్ లో అమాయక పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని వారు తీవ్రంగా ఖండించారు. పరమత సహనం నేర్పలేని ఏ మతమైన, ఏ దేవుడైనా ఉగ్రవాదే అన్నారు. దేవుని పేరుతో నిస్సహాయులను చంపమని ఏ దేవుడు చెప్పలేదని వివరించారు. దాడికి ముందు కతిమా చదవమని బలవంతం చేసి వారి మతాన్ని తెలుసుకొని కాల్పులు జరపడం చాలా హేయమైన చర్య అని వారు అన్నారు. ఇలాంటి సమయంలోనే భారతదేశం అంతా ఐకమత్యంతో ఉండి ఉగ్రవాదులను తరిమి తరిమి కొట్టాలని అఖిల భారత రెడ్డి సంఘం కమిటీ సభ్యులు పేర్కొన్నారు.



## మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ




వేంపల్లె, మేజర్ న్యూస్: మలేరియా వ్యాధిని నివారించేందుకు వైద్య ఆరోగ్య సిబ్బంది మలేరియా అంతం మనతోనే అంటూ ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మండలంలోని తాళ్ళపల్లె గ్రామంలో వైద్య ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యులు పృధ్వీ కుమార్ రెడ్డి మాట్లా డుతూ మలేరియా ప్లాస్మోడియం అనే పరాన్నజీవి ద్వారా ఇన్ఫెక్ట్ అయిన ఆడ దోమ కుట్టడం ద్వారా మలేరియా వస్తుందని చెప్పారు. ఈ దోమ మంచినీటి నిల్వలు వుండే వాటిలో పెరుగుతుందని చెప్పారు. ఈ దోమ రాత్రి పూట కుట్టుతుం దని చెప్పారు. శరీరాన్ని పూర్తిగా కప్పపడిన దుస్తులను ధరించాలని కోరారు. ప్రతి శుక్రవారం డ్రైడేని పాటించాలని కోరారు. దోమ తెరలు కూడ వాడాలని చెప్పారు. కార్యక్రమ ములో హైల్త్ ఎడ్యుకేటర్ షఫీ ఉన్నిసా, సిహెచ్ఓ వెంకట రత్నం, ఎంపిహెచ్ఇఓ ఫక్రుద్దీన్, సూపర్ వైజర్ వెంకటలక్ష్మి, అరుణాదేవి, అంకయ్య, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

## విద్యార్థులను మార్కుల యంత్రాలుగా మార్చకండి

### ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు లక్ష్మీరాజా



కడప మేజర్ న్యూస్ రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజా సంఘాల ఐక్య వేదిక నాయకులు బి లక్ష్మీరాజా ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ వీర సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ విశాఖపట్నం ఇంజనీరింగ్ కాలేజీ అధ్యాపకురాలిపై ఓ విద్యార్థి చెప్పుతో దాడి చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత విద్యార్థుల తల్లిదండ్రుల పైన సమాజం పైన ఉపాధ్యాయ అధ్యాపకుల పైన ఉంది అని తెలిపారు. విద్యార్థులను మార్కుల యంత్రాలుగా చూడటం వలన తయారు చేయ టం వలన ఈ సమాజానికి ఈ దేశానికి ఉపయోగం ఉండదన్నారు. సమాజ మార్పు కోసం సమాజంలో జరుగుతున్న పరిణామాలను అర్థం చేసు కొని సమ సమాజం నిర్మించుటలో విద్యార్థులు కీలకపాత్ర పోషించా ల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల అభ్యున్నతి కోసం విద్యార్థుల తల్లిదండ్రుల తర్వాత గురువు నిరంతరం శ్రమిస్తాడు అన్నది నగ్న సత్యం. అయితే ఇటీవల కాలంలో స్వల్ప దండనలకు కూడా విద్యార్థుల తల్లిదండ్రులు జోక్యం చేసుకొని గురువులపై దాడులకు తెగబడమనేది సమాజాన్ని అట్టడుగుకు తీసుకు వెళ్లేలా కనిపిస్తుం దన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులను మార్కుల యంత్రాలుగా చూసి వారికి వచ్చిన మార్కులను ఇతర విద్యార్థులకు వచ్చిన మార్కులతో పోల్చుకుంటూ మరిన్ని మార్పులు తెచ్చుకోవాలని తల్లిదండ్రులు తీవ్రం గా విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నారు. ప్రస్తుతం విద్యార్థుల బోధనాం శాలలో నీతి కథలు మారల్ పీరియడ్స్ లాంగ్వేజ్ లలో విద్యార్థుల నిజ జీవితానికి అవసరమైన పాఠ్యాంశాలు లేకపోవడం ప్రస్తుత విద్యా వ్యవస్థలో ఒక లోపంగా కనిపిస్తున్నది. ఉపాధ్యాయులకు అధ్యాపకుల కు విద్యార్థులు పైన ఎలాంటి ద్వేషంతో శత్రుత్వంతో కానీ ఉండరని వారిని సరైన మార్గంలో నడపాలి అన్నదే గురువుల లక్ష్యంగా పని చేస్తా రు తప్ప మరో ప్రయోజనం వారి నుండి కోరుకోరని తెలిపారు. అందు కోసం సమాజంలో విద్యార్థులను మార్కుల యంత్రాలుగా కాకుండా నైతిక విలువలు పెంపొందించు కోవటానికి పెద్దల పట్ల గురువుల పట్ల వినయ విధేయతలతో ఉండటం తల్లిదండ్రులను గౌరవించడం పాఠశాల స్థాయి నుండి విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. ఉన్నత పాఠశాల స్థాయి నుండి ఇంటర్మీడియట్ డిగ్రీ ఇంజనీరింగ్ మెడికల్ తదితర కళాశాల యందు సైకలాజిస్టులను నియమించి ఎప్పటికప్పుడు విద్యార్థులలో వస్తున్న పరిణామాలను గుర్తించి వారిని తీర్చి దిద్దాల్సిన అవసరం ఉంది అన్నారు.

## ఉగ్రవాద దాడిని ఖండించిన జనసేన నాయకులు

### పాశం లక్ష్మీ నరసయ్య

దువ్వూరు, మేజర్ న్యూస్ : జమ్మూ కాశ్మీర్‌లో పహాల్‌లో జరిగిన అమానుష ఉగ్రదాడి నీ ఖండిస్తున్నాం అని మైదుకూరు నియోజక వర్గం జనసేన నాయకులు పాశం లక్ష్మీ నరసయ్య ఖండిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది పిరికి పందల చర్య అని అదినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది అని అమాయకులైన పర్యాటకుల ను విచక్షణ రహితంగా చంపిన ఉగ్రవాదులను వేటాడి మట్టు పెట్టాలని కేంద్రాన్ని కోరుచున్నాము అన్నారు. దాడుల లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ దారుణ ఘటన ఊహించని విధంగా మన సుల ను కలచివేసింది అన్నారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి కేంద్ర ప్రభుత్వం కఠిన



చర్యలు తీసుకోవాలని ,ప్రజాస్వామ్య విలువలు కాపాడాలని కోరారు. కార్యక్రమం లో రమణ, జయరాం, నారా యణ, ప్రసాద్ రెడ్డి, కొండయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

# దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ప్రజలందరూ దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శివప్రసాద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా స్థానిక పట్టణ ఆరోగ్య కేంద్రం టిబి రోడ్ మరియు శ్రీరాములపేట నందు మలేరియా గురించి అవగాహన సమావేశంలు మరియు ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశంలో ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శివప్రసాద్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25 తేదిన ప్రపంచ మలేరియా దినోత్సవంగా జరుపుకొంటామని, అందులో భాగంగా ప్రతి సంవత్సరం ఒక థీమ్ ఇస్తారని అందులో భాగంగా ఈ సారి దోమల అంతం మనతోనే అనే నినాదంతో ముందుకు వెళ్లి అందరిలో మార్పు వస్తే మలేరియా అంతం అవుతుందని, ఆడ ఎనాఫిలస్ దోమల వలన మలేరియా వస్తుందని, మలేరియా రాకుండా వుండాలంటే దోమలు పుట్టకూడదని, ప్రతి ఇంటిలో మరియు వారి పరిసరాలలో నీటిలో వున్న లార్వను లేకుండా చేసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని, ఇంటి పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చేసుకోవాలని, దోమల వ్యాప్తి చెందకుండా చేసుకోవాలని, దోమలు కుట్టకుండా దోమతెరలు, రేపేలంట్స్ వాడాలని, ఎవరికైనా జ్వరం వస్తే వెంటనే దగ్గరలోని ఆసుపత్రికి వెళ్లి రక్త పరీక్ష చేసుకొని తగిన చికిత్స తీసుకోవాలని, దోమల ద్వారా మలేరియా, డెంగ్యూ జ్వరాలు వస్తాయి కావున ప్రజలు జాగ్రత్తగా వుండి ఆరోగ్యంగా వుండాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో వైద్యాధికారులు డాక్టర్ హిమ బిందు, డాక్టర్ పద్మిని, డాక్టర్ మోహన్ కాంత్, హెల్త్ ఎడ్యుకేటర్స్ వెంకటేశ్వర్లు, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, శోభా రాణి, సి ఓ లు సుబ్బారెడ్డి, నాగజ్యోతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్‌లో వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే మాధవి



కడప రూరల్ మేజర్ న్యూస్: కడప నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ విప్ ,కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి ద్వారకా నగర్ లోని ఆమె నివాసంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించి, ప్రజల నుండి అందుకున్న సమస్యల వినతు లను క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు బదలా యించారు. ముందుగా 43వ డివిజన్లో మన కడప-స్వచ్ఛ కడప కార్యక్రమాన్ని నిర్వహించి, మురుగు కాలువలు, అపరిశుభ్రతలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మురుగు కాలువల్లో చెత్తా,చెదారాలు పేరుకుపోయి మురుగు తొలగకుండా, మొరుగుదుర్గంధం, దోమల ఉత్పత్తి అధికమై దోమల వల్ల ప్రజలు రోగాలు బాడిన పడకుండా మురుగు కాలువలు శుభ్రం చేస్తూ, అపరిశుభ్రతలను తొలగించాలన్నారు. పరిశుభ్రతతోనే ఆరోగ్యం చేకూరుతుందని, కాలువల్లో చెత్త, చెదారాలు వేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో మునిసి పల్ శానిటేషన్ అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యం



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యమని ఎంపీడీవో రామాంజనేయ రెడ్డి అన్నారు. శుక్రవారం పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డి పల్లె, నల్లగొండ వారి పల్లె గ్రామాలలో ఆయన పర్యటించారు. రోడ్లపై ఉన్న మురుగునీరు చెత్తాచెదారాలను తొలగింప చేయించి రోడ్లను పరిశుభ్రంగా ఉంచడం జరిగిందన్నారు. నీరు నిల్వ ఉన్నచోట బ్లీచింగ్ పౌడర్ చల్లించడం జరిగిందన్నారు. గ్రామాల్లోని ప్రజలు కూడా రోడ్లను కాలువలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి పరిసర ప్రాంతాలలో ప్రజలు కూడా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఎప్పుడైతే రోడ్డు అపరిశుభ్రంగా ఉంచుతారో అప్పుడు దోమ లు వృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. అందువల్ల గ్రామీణ ప్రాంతాలలో సమస్యలు వచ్చిన వెంటనే అధికారులు దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# ఎస్సార్ఐటీ విద్యార్థి బాలస్వామి రెడ్డికి ఇన్నోవేషన్ అవార్డు 2025




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: మండలంలోని లింగాపురంలో ఉన్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల బి.టెక్ ఈసీఈ థర్డ్ ఇయర్ విద్యార్థి కే .బాలస్వామి రెడ్డి ఏపీ స్టేట్ కౌన్సిల్ అఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ కు వరల్డ్ ఇంటలెక్చుల్ ప్రాపెర్టీ డే సందర్భంగా క్రియేషన్ ఆన్ హుమానాయిడ్ రోబోట్ కు గాను గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా ఇన్నోవేషన్ అవార్డు, ప్రిన్సిపాల్ మరియు ఈసీఈ హెచ్.ఓ.డి డాక్టర్ శివ సమక్షంలో యూనివర్సిటీ వారిచే అవార్డు అందించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాడెంట్ వీరకళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.వెంకటేశ్వర రెడ్డి, హెచ్ఓడి లు, అధ్యాపకులు అభినందించారు.

# మిట్ట మల్లేశ్వర - ఆంజనేయ స్వామి ఆలయాల ఉండి లెక్కింపు



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలోని మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో, ఆంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం ఉండి లెక్కింపు కార్యక్రమాన్ని ఆలయ ఈఓ రమణ, నంది మండలం కొండ గంగమ్మ తల్లి టెంపుల్ ఈవో మారుతి ప్రసాద్, గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, పాలకమండలి సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిట్టమల్లేశ్వర స్వామి ఆలయం హుండీ ఆదాయం 74,682 రూపాయలు, పడమటి ఆంజనేయ స్వామి దేవాలయ హుండీ ఆదాయం 43,642 వచ్చినట్లు వారు తెలిపారు. రెండు దేవాలయాలకు సంబంధించి118,324 రూపాయలు వచ్చినట్లు వార్తలు తెలిపారు. అలాగే అంకాలమ్మ తల్లి దేవస్థానం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని దేవస్థాన చైర్మన్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఉండి లెక్కింపు చేసినట్లు వారుతెలిపారు.అంకాలమ్మ తల్లి ఉండి ఆదాయం ఒక లక్ష 21,960 రూపాయలు వచ్చినట్లు వారు తెలిపారు.

# టపాసుల యజమానులు ప్రమాదాలపై జాగ్రత్త వహించాలి

## లేబర్ ఆఫీసర్ ప్రసాద్



కమలాపురం మేజర్ న్యూస్ తపాస్ టపాసులు విక్రయించే గోడన్ యాజమాన్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కమలాపురం లేబర్ ఆఫీసర్ ప్రసాద్ తెలిపారు శుక్రవారం పాపాగ్ని సమీపం లో ఉన్న శ్రీ వాణి కాకర్స్ గోడన్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ పోలీస్ సిబ్బందితో కలిసి పరిశీ లించారు ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని, మండుతున్న ఎండల దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ ఆదేశాల మేరకు నడుచుకోవాలన్నారు శ్రీవాణి క్రాకర్స్ మార్ట్, కమలాపురం నందు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని సంబంధిత యజమానికి తెలియజేశా మన్నారు. ముఖ్యంగా విద్యుత్ ప్రమాదాలు సంబవించకుండా చూసుకోవాలని, తీవ్రమైన పండవేడికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. తగిన జాగ్రత్తలు పాటించకపోతే సులువుగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అలా సలహాలు సూచనలు జాగ్రత్తలు పాటించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఎంపీడీవో సభా భవనంలో క్లస్టర్ స్థాయి సమావేశం

## జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పని కల్పించాలి

## ఉపాధి హామీ పీడీ ఆదిశేషారెడ్డి



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల నియోజవర్గంలోని జాతీయ ఉపాధి హామీ పథకం సంబంధించి శుక్రవారం ఎంపీడీవో సభా భవనంలో క్లస్టర్ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఉపాధి హామీ పీడీ ఆది శేషారెడ్డి ఈపిడి సోమశేఖర్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాబ్ కార్డ్ కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి వేతనాదారులకు పని కల్పించాలన్నారు. పనులు కల్పించడంలో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పశువులు పశువులకు నీటితోట్టి పనులను నీటి వసతి ఉన్న ప్రదేశంలో నిర్మించాలన్నారు. పశువులు రాకపోకలు గుంపుగా చేసేందుకు ఉన్న ప్రదేశంలో నీటి తొట్టెలు నిర్మించాలన్నారు. సేద్యపు నీటి కుంటలను,లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. వర్షాకాలం వచ్చేలోపు పంట కాలాలను త్వరగా పూర్తి చేయాలి అన్నారు. విస్తృతస్థాయిలో కూలీలకు పనులు కల్పించి, కుంటలు చెరువులు సామర్థ్యం పెంచి నీరు ఉంచేలా చూడాలన్నారు. పూడిక గుంటల కొలతలు ఎస్ఎస్ గ్రూపులు కూలీల సంఖ్య ఆధారంగా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఏపీవోలు ఏసీలు టిఏలు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## స్పందన సుబ్బరామిరెడ్డి సంతాప సభలో ప్రొద్దుటూరు ప్రజలు పాల్గొనాలి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్పందన సుబ్బరామిరెడ్డి సంతాప సభలో ప్రొద్దుటూరు ప్రజలందరు స్వచ్ఛందంగా పాల్గొనాలని ప్రొద్దుటూరు స్వచ్ఛంద సేవా సంస్థల ఐక్య వేదిక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ నాగదస్తగిరిరెడ్డి, సి.వి. సురేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో వారు విలేఖరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ చాపాడు మండలం నక్కలదిన్నె గ్రామంలో జన్మించిన శెట్టిపల్లె సుబ్బరామిరెడ్డి డిగ్రీ పూర్తి చేసిన అనంతరం ప్రొద్దుటూరు కు మారి స్పందన స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు చేసి సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి స్పందన సుబ్బరామిరెడ్డిగా ప్రసిద్ధి చెందారని వివరించారు. ముఖ్యంగా మైదుకూరు రోడ్డు, తదితర ప్రాంతాల్లో ఆయన ఎన్నో చెట్లను నాటి వాటిని సంరక్షించి ప్రయాణీకులకు, బాటసారులకు ఎండ నుంచి ఉపశమనం కల్పించారని గుర్తు చేశారు. ప్రొద్దుటూరు పేరును స్వచ్ఛంద సేవా కార్యక్రమాల ద్వారా తెలుగు రాష్ట్రాల్లో వినిపించేలా చేశారని తెలిపారు. కావున అటువంటి గొప్ప వ్యక్తి సంతాప సభలో ప్రొద్దుటూరు ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని అరవిందాశ్రమంలో ఈ సభ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు స్వచ్ఛంద సేవా సంస్థల ఐక్య వేదిక ప్రతినిధులు డాక్టర్ మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి, గజ్జల వెంకటేశ్వర రెడ్డి, విష్ణు నారాయణ పాల్గొన్నారు.

## రక్షణ సువార్త సభలను విజయవంతం చెయ్యాలి

### మతమార్పిడికి సంబంధించిన సభలు కాదు



పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందులలో మే 5, 6 ,7,వ తేదీలలో నిర్వహించే రక్షణ సువార్త సభలను విజయవంతం చేయాలని ఫ్లెక్సీలు రింగ్‌రోడ్డు చుట్టూ ఏర్పాటు చేశామే కానీ అవి మత మార్పిడి సంబంధించిన ఫ్లెక్సీలు కాదని పులివెందుల పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రశాంత్, సభ్యులు ఉదయ్ కుమార్, దేవరాజ్, డేవిడ్ రాజ్, అశోకులు అన్నారు. శుక్రవారం ఆర్ అండ్ బి అతిథి గృహంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, మతమార్పిడికి సంబంధించినవి కావని శాంతి మార్గము ఏసుక్రీస్తు లోకమునకు శాంతిని ప్రబోధించే సూక్తులు మాత్రమే ఏర్పాటు చేశామన్నారు. ఫ్లెక్సీలలో ఎక్కడా కూడా మతమార్పిడి సంబంధించిన అంశాలు లేవన్నారు. క్రైస్తవం అనేది కులం మార్పిడిలకు సంబంధించిన కాదని శాంతి మార్గములలో ప్రబోధించు వారిని క్రైస్తవులు అంటారని వారు అన్నారు. కొంతమంది పార్టీల నాయకులు మతమార్పిడులకు సంబంధించి ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు. అవి మతమార్పిడి సంబంధించిన కాదని కేవలం రక్షణ సువార్త సభలకు సంబంధించిన ఫ్లెక్సీలు మాత్రమే ఏర్పాటు చేశామన్నారు. 5 6 7 తేదీలలో నిర్వహించే సభకు అధికారుల అనుమతి తీసుకుని లక్షలు ఏర్పాటు చేస్తామని వారన్నారు. లక్షలు ఏర్పాటుకు సంబంధించిన రుసుము కూడా మున్సిపల్ కార్యాలయంలో చెల్లిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అశోకు పులివెందుల చర్చి పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిరంగన్ మరణం బాధకరం ఎన్‌డి విజయ జ్యోతి



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ (ఐఎస్ఆర్ఓ) పూర్వ చైర్మన్ డాక్టర్ కె. కస్తూరిరంగన్ మరణం తెలిసి గాఢంగా దుఃఖిస్తున్నాని కడప డిసిసి అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రముఖ శాస్త్రవేత్త, దూరదృష్టి కలిగిన విద్యావేత్త మరియు ఉత్సాహపూరిత పర్యావరణ వాదిగా ఆయన భారతదేశ అంతరిక్ష చరిత్రలో అమరత్వం సంతరించుకున్నారు. ఈ మహనీ యుడికి నా నివాళులు. ఆయన ఆత్మకు శాంతి కలుగుతుందని ప్రార్థిస్తున్నాను.

# విద్యార్థులను మార్కుల యంత్రాలుగా మార్చకండి

### ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు లక్ష్మీరాజా



చెన్నూరు, మేజర్‌న్యూస్: ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎస్ వి ఇంజనీరింగ్ కాలేజ్ నందు విద్యార్థులు -మార్కుల యంత్రాలు - విలువలు అనే అంశం మీద ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు బి లక్ష్మీరాజ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు బి లక్ష్మీరాజా ఎస్వి ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ వీర సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ విశాఖపట్నం ఇంజనీరింగ్ కాలేజీ అధ్యాపకురాలిపై ఓ విద్యార్థి చెప్పుతో దాడి చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత విద్యార్థుల తల్లిదండ్రుల పైన సమాజం పైన ఉపాధ్యాయ అధ్యాపకుల పైన ఉంది అని తెలిపారు. విద్యార్థులను మార్కుల యంత్రాలుగా చూడటం వలన తయారు చేయటం వలన ఈ సమాజానికి ఈ దేశానికి ఉపయోగం ఉండదన్నారు. సమాజ మార్పు కోసం సమాజంలో జరుగుతున్న పరిణామాలను అర్థం చేసుకొని సమ సమాజం నిర్మించుటలో విద్యార్థులు కీలకపాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల అభ్యున్నతి కోసం విద్యార్థుల తల్లిదండ్రుల తర్వాత గురువు నిరంతరం శ్రమిస్తాడు అన్నది నగ్న సత్యం. అయితే ఇటీవల కాలంలో స్వల్ప దండనలకు కూడా విద్యార్థుల తల్లిదండ్రులు జోక్యం చేసుకొని గురువులపై దాడులకు తెగబడమనేది సమాజాన్ని అట్టడుగుకు తీసుకు వెళ్లేలా కనిపిస్తుందన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులను మార్కుల యంత్రాలుగా చూసి వారికి వచ్చిన మార్కులను ఇతర విద్యార్థులకు వచ్చిన మార్కులతో పోల్చుకుంటూ మరిన్ని మార్పులు తెచ్చుకోవాలని తల్లిదండ్రులు తీవ్రంగా విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నారు. అలాగే ప్రస్తుతం విద్యార్థుల బోధనాంశాలలో నీతి కథలు మారల్ పీరియడ్స్ లాంగ్వేజ్ లలో విద్యార్థుల నిజ జీవితానికి అవసరమైన పాఠ్యాంశాలు లేకపోవడం ప్రస్తుత విద్యా వ్యవస్థలో ఒక లోపంగా కనిపిస్తున్నది. ఉపాధ్యాయులకు అధ్యాపకులకు విద్యార్థులు పైన ఎలాంటి ద్వేషంతో శత్రుత్వంతో కానీ ఉండరని వారిని సరైన మార్గంలో నడపాలి అన్నదే గురువుల లక్ష్యంగా పనిచేస్తారు తప్ప మరో ప్రయోజనం వారి నుండి కోరుకోరని తెలిపారు. అందుకోసం సమాజంలో విద్యార్థులను మార్కుల యంత్రాలుగా కాకుండా నైతిక విలువలు పెంపొందించుకోవటానికి పెద్దల పట్ల గురువుల పట్ల వినయ విధేయతలతో ఉండటం తల్లిదండ్రులను గౌరవించడం పాఠశాల స్థాయి నుండి విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. ఉన్నత పాఠశాల స్థాయి నుండి ఇంటర్మీడియట్ డిగ్రీ ఇంజనీరింగ్ మెడికల్ తదితర కళాశాల యందు సైకలాజిస్టులను నియమించి ఎప్పటికప్పుడు విద్యార్థులలో వస్తున్న పరిణామాలను గుర్తించి వారిని తీర్చి దిద్దాల్సిన అవసరం ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు ఏపీటీఎఫ్ 1938 జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్లా, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ డి కృష్ణారెడ్డి ఏపీ టీఫ్ 257 నాయకులు నరసింహులు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవి మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులకు అన్ని స్థాయిలలో సదస్సులు నిర్వహించి వారిలో సామాజిక చైతన్యాన్ని పెద్దలు ఉపాధ్యాయులు తల్లిదండ్రుల పట్ల గౌరవాన్ని పాఠశాల స్థాయి నుంచి పెంపొందించేలా కృషి చేస్తామని తెలిపారు.

# పెహల్గాం ఉగ్ర దాడి హేయనీయం




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పెహల్గాం ఉగ్ర దాడి హేయనీయమని డిఫెన్స్ ఎక్స్ సర్వీస్‌మెన్ అసోసియేషన్ ప్రొద్దుటూరు డివిజన్ అధ్యక్షుడు నేట్ల బాల వీరా రెడ్డి తెలిపారు. ఈ విషయమై శుక్రవారం స్థానిక శివాలయం సెంటర్ లో కోవత్తులు వెలిగించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్ముకశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లా పెహల్గాంలో మంగళవారం జరిగిన ఉగ్రవాద దాడిని మాజీ సైనికుల సంఘం ప్రొద్దుటూరు డివిజన్ తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ప్రశాంతంగా ఉన్న జమ్ముకశ్మీర్ లో అల్లకల్లోలం సృష్టించి తద్వారా భారత దేశాన్ని విచ్ఛిన్నం చేయాలనే దురుద్దేశంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారన్నారు. అమాయకులైన ప్రజలను ఉగ్రదాడిలో పొట్టన పెట్టుకోవడం చాలా బాధాకరమని తెలిపారు. క్రొత్తగా వివాహం చేసుకుని, విహారయాత్రకు వెళ్లిన నావల్ అధికారి వినయ్ నర్వాల్ ను కూడా హతమార్చాడం మనసును కలచివేసిందన్నారు. అదేవిధంగా నెల్లురు జిల్లా కావలి కి చెందిన ఓ సాఫ్ట్ వేర్ ఇంజనీర్ వంట్లో నలభై బులెట్స్ దిగేవిదంగా నిరాయుదలపై కాల్పులు జరపడం అత్యంత శోచనీయమన్నారు. భారత సైనికులు తొందరలోనె ఆ ఉగ్రవాదులను మరియు వారి మూలాలను సైతం అంతమొందిస్తారనడంలో సందేహం లేదని స్పష్టం చేశారు. ఈ క్రమంలో మాజీ సైనికులు ప్రభుత్వానికి సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో డిఫెన్స్ ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ ప్రొద్దుటూరు డివిజన్ ఉపాధ్యక్షుడు ఏ పి పీరయ్య, జనరల్ సెక్రటరీ మరియు ట్రెజరర్ కే సాంబ శివారెడ్డి, సెక్రటరీ పీ శంకర రెడ్డి, జాయింట్ సెక్రటరీ రమేశ్ బాబు, మెంబర్స్ మ్మెహన్, పి లక్ష్మి రంగా, డి దస్తగిరి, యు సుబ్బారెడ్డి, యెన్ హుసేన్ వలీ, సింగమ్ శివారెడ్డి, యెన్ రామ తులసయ్యా మరియు మాజీ సైనికులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీనివాస హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలు






**వేంపల్లి, మేజర్‌న్యూస్:** వేంపల్లి శ్రీనివాస పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు పాఠశాల కరస్పాండెంట్ పాలగిరి కేశవులు ,డైరెక్టర్ పాలగిరి చంద్రబాబుల ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథులుగా టిడిపి సీనియర్ నాయకులు సింగారెడ్డి జయచంద్ర రెడ్డి, స్టేట్ ప్రైవేట్ పాఠశాలల జేఏసీ చైర్మన్ లెక్కల జయరామిరెడ్డి, వేంపల్లి మాజీ ఎంఈఓ జాఫర్ సాదిక్, స్టాలిన్ ఇడుపులపాయ ట్రిబుల్ ఐటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ బాల గోవింద తివారి, ఫిజిక్స్ డిపార్ట్మెంట్ హెచ్ వో డి డాక్టర్ కార్తిక్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ బొజ్జ అనిల్ కుమార్ రెడ్డి, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జీవితంలో అభివృద్ధి సాధించాలంటే చదువు ఒక్కటే మార్గమన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను అభ్యసించి మంచి విజయాలు సాధించాలని వారు సూచించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులతో పాటు 6 నుండి 9వ తరగతి విద్యార్థులకు మార్కుల మెమోలు అందచేశారు. పాఠశాల కరస్పాండెంట్ కేశవులు మాట్లాడుతూ ప్రాంతంలోని పేద పిల్లలకు నామమాత్రపు ఫీజుతో అత్యంత నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. పదవ తరగతి ఫలితాలలో స్కూల్ టాపర్గా నిలిచిన అరవింద్ రెడ్డికి ప్రోత్సాహక నగదు బహుమతులను అందజేశారు

# పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ సిపిఐ(యమ్ - యల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన..!

### జిల్లా కార్యదర్శి బందెల ఓబయ్య

బద్వేల్, మేజర్‌న్యూస్ : బైసరాన్, పహల్గాంలో నిరాయుధ పర్యాటకులపై ఏప్రిల్ 22నజరిగిన ఉగ్రదాడిని ఖండిస్తు సిపిఐ(యమ్-యల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలోఈ దాడిలో మరణించిన మరియు గాయపడిన బాధితులకు పార్టీ ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ బాధిత కుటుంబాలకు సంఘీభావం ప్రకటిస్తూ, ఉగ్రదాడిని ఖండిస్తూ బద్వేల్ పట్టణంలోని నాలుగు రోడ్ల సర్కిల్లో కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్టీ జిల్లా కార్యదర్శి బందెల ఓబయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బందెల ఓబయ్య మరియు జిల్లా నిర్మాణ కమిటీ సభ్యులు సంగటి చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ, మొన్నటి దినం జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గామ్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 26 మందిని చంపడం చాలామందిని గాయపరచడం దారుణమని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మేల్కొని పద్ధతి వైఫల్యాలను సరిదిద్దుకొని తక్షణమే రక్షణ శాఖలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. జమ్మూ-కాశ్మీర్‌లో పరిస్థితులు సాధారణంగా మారాయని మోదీ ప్రభుత్వం చేస్తున్న ప్రచారం, జాతీయ భద్రత గురించి వారి గొప్పలు ఈ దాడితో పటాపంచలయ్యాయని ఈ ప్రాంతంలో నివాసితులైన వలస కార్మికులపైన, ఇప్పుడు పర్యాటకులపైనా దాడులు పెరిగిపోతుండడంతో వారు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో పూర్తిగా శాంతి నెలకొందని బీజేపీ పలుమార్లు ప్రకటనలు చేస్తున్న నేపథ్యంలో వరుసగా జరుగుతున్న ఈ హింసాత్మక ఘటనలు వారి ప్రకటనలు బూటకత్వాన్ని బట్టబయలు చేస్తున్నాయని,ఆ ప్రాంతం ఇప్పటికీ బలగాలతో నిండి ఉందని అయినా మోడీ పాలనలో ఉగ్రదాడులు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. ప్రజాస్వామ్యం పీక నులుముతూ తీవ్ర నిర్బంధాన్ని కొనసాగించే ప్రభుత్వ వ్యూహం శాంతి భద్రతలను కాపాడ లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషాదకర ఘటనను జాతి ఉన్మాదాన్ని, మతవిద్వేషాన్ని రెచ్చగొట్టడానికి వాడుకోవాలనే ప్రయత్నాలను ఖచ్చితంగా ఖండించాలని,ఇటువంటి సంక్లిష్ట సమయంలో, దేశవ్యాప్తంగా ప్రజలు ఐక్యంగా వుంటూ, ఈ ఘటనలను రాజకీయంగా లాభపడేందుకు ఉపయోగించుకునేవిభజన శక్తుల కుట్రను ఎదిరించాలని, అలాగే మోడీ ఐక్యరాజ్యసమితిలో పాకిస్థాన్ సభ్యత్వం రద్దు చేసి, ద్వైపాక్షిక సంబంధాలను వాణిజ్య ఒప్పందాలను నిలుపుదల చేసే విధంగా తీర్మానం చేయించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చంద్రమోహన్ రాజు, జకరయ్య విద్యార్థి సంఘం జిల్లా నాయకులు బంది అనిల్ నియోజకవర్గం పార్టీ నాయకులు రామరాజు, కే బాబు, విజయరావు, నారాయణ, జయరామరాజు,చిన్న, చంద్రపాల్, పాండు, సుబ్రమణ్యం, చెన్నయ్య, గుర్రప్ప, శివశంకర్, శాంసన్ తదితరులు పాల్గొన్నారు.




# ఉగ్రదాడులను కలిసికట్టుగా ఎదుర్కొందాం

### దర్గా పీఠాధిపతి ఫైజుల్ గఫార్ షా ఖాద్రి పిలుపు

కమలాపురం మేజర్‌న్యూస్: దేశంలో జరిగే ఉగ్రదాడులను కలిసికట్టుగా సమర్థవంతముగా ఎదుర్కొందామని కమలాపురం దర్గా - ఉ - గఫారియా, జహీరియా పీఠాధిపతి, సజ్జాద్ ఏ నషీన్ హజరత్ ఫైజుల్ గఫార్ షా ఖాద్రి తెలిపారు. శుక్రవారం స్థానిక దర్గా మస్జీద్ లో ప్రత్యేక నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు నల్ల రిబ్బన్లు ధరించి దర్గా ఎదుట భారీ ఎత్తున చేరుకున్నారు. రోడ్డుపై మానవహారం ఏర్పాటు చేసి నిరసన వ్యక్తం చేశారు. జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. హిందూ ముస్లిం భాయ్ భాయ్ హిందుస్థాన్ జిందాబాద్ టెర్రరిజం నశించాలి అని నినాదాలు చేశారు. అనంతరం పీఠాధిపతి మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. దేశంలో ఎక్కడైనా సరే ఉగ్రదాడులు జరిగితే వాటిని మనందరం కలిసికట్టుగా సమర్థవంతంగా ఎదుర్కొందామని పిలుపునిచ్చారు. టెర్రరిజం అనేది మతానికి సంబంధించిన అంశం కాదని, అది దేశానికి సంబంధించిన అంశం అన్నారు. ఇలాంటి దాడులు ఎక్కడ జరిగిన భారతీయులమంతా ఒకే తాటి పైకి వచ్చి వాటిని అడ్డుకునేందుకు తమ వంతు కృషి చేయాలన్నారు. పీఠాధిపతి సోదరులు మౌలానా ఖాద్రి మాట్లాడుతూ దేశములో ఉగ్రదాడులు జరగడం బాధాకరమన్నారు పహల్గాం దాడిలో 26 మంది మృతి చెందడం హృదయ విదారకర ఘటన అన్నారు. ఇలాంటి ఘటనలను మనమంతా కలిసికట్టుగా అడ్డుకోవాలన్నారు. ఈ అంశాన్ని కొందరు హిందూ ముస్లింల మధ్య విభేదాలు సృష్టించే విధముగా ప్రవర్తిస్తున్నారని ఇది సరి కాదన్నారు. ఉగ్ర దాడులను ఎదుర్కోవడానికి ప్రతి ఇంటి నుంచి ఒకరు ముందుకు రావాలన్నారు. మనమంతా శాంతియుతంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతి సోదరులు దస్తగిరి షా ఖాద్రి. గౌస్ పాక్, దర్గా కన్వీనర్ వైయస్సార్ సిపి మైనార్టీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఇస్మాయిల్, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యల పరిష్కారానికి సమగ్ర ఉద్యమం ప్రారంభం

### ఎన్ డి విజయ్ జ్యోతి

### అహ్మదాబాద్ డిక్లరేషన్ - 40 రోజుల కార్యక్రమానికి ముందు సిద్ధతలు ప్రారంభం

కడప ఎద్యుఎద్యుకేషన్, మేజర్‌న్యూస్ : విజయవాడలోని ఏ1 కన్వెన్షన్ హాలులో జరిగిన ప్రత్యేక సమీక్ష సమావేశంలో వైఎస్ఆర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు విజయజ్యోతి పాల్గొన్నారు. ఈ సమావేశంలో అహ్మదాబాద్ డిక్లరేషన్ నేపథ్యంలో రాబోయే 40 రోజుల విస్తృత కార్యక్రమాలపై చర్చించబడింది. ఈ కార్యక్రమాలు జిల్లా స్థాయి నుండి నియోజకవర్గం, మండలం, గ్రామస్థాయిలకు విస్తరించాలని నిర్ణయించబడింది. ప్రజలకు డిక్లరేషన్ లోని అంశాలను చేరవేసే విధంగా కార్యాచరణ రూపొందించేందుకు విజయజ్యోతి ప్రా ధాన్యత ఇచ్చారు. అదేవిధంగా, ఇటీవల పహల్గామ్లో జరిగిన దాడు లను నిరసిస్తూ జరిగిన క్యాండిల్ ర్యాలీలో ఆమె పాల్గొని, ఆగమన దాడులను తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదంపై దేశం మొత్తం ఒకటిగా నిలబడి పోరాడాలని ఆమె ఈ సందర్భంగా పిలుపుని చ్చారు.



# రేపు శ్రీ చౌడేశ్వరి వైభవం నాటక ప్రదర్శన

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ప్రొద్దుటూరు శ్రీ చౌడేశ్వరి ఆర్ట్స్ అసోసియేషన్ కళా సంస్థ దశమ వార్షికోత్సవ సందర్భముగా నందవరం శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి చరిత్ర తెలిపే శ్రీ చౌడేశ్వరి వైభవం నాటకం ప్రదర్శిస్తున్నట్లు కళా సంస్థ అధ్యక్షులు కంభం పాములేటి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎప్పుడు ఎవరు ఎక్కడా ప్రదర్శించని మొట్టమొదటి నాటకం శ్రీ చౌడేశ్వరి వైభవం అన్నారు ఈ నెల 27న ఆదివారం సాయంత్రం స్థానిక టీటీడీ ఈ నాటకం ప్రదర్శన ఉంటుందన్నారు. అదే రోజు సాయంత్రం 5 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం ఏడు గంటలకు నాటకం ప్రారంభిస్తామన్నారు. నందవరం శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి చరిత్ర నాటకము తిలకించుటకు తొగటవీర క్షత్రియుల కుల గురువు శ్రీశ్రీశ్రీ దివ్యజ్ఞానానందగిరి స్వాములవారు విచ్చేయుచున్నారని తెలిపారు. శ్రీచౌడేశ్వరి వైభవముపద్య నాటకము 30 మంది కళాకారులతో హైదరాబాదు నంద్యాల వారి అత్యద్భుతమైన సినిమా సీనరీ లైటింగ్ సౌండ్ సిస్టమ్ తో ప్రదర్శిస్తున్నామన్నారు. ప్రదర్శింపబడును. శ్రీ చౌడేశ్వరి ఆర్ట్స్ కళా సంస్థ అధ్యక్షులు ఖమ్మం పాములేటి ఆధ్వర్యంలో ప్రదర్శిస్తున్న శ్రీ చౌడేశ్వరి వైభవము నాటక రచన కీర్తిశేషులు పల్లేటి లక్ష్మీ కులశేఖర్ , సంగీతం ఎడవల్లి కృష్ణమూర్తి , నాటక పర్యవేక్షణ పట్టుపోగుల వెంకటేశ్వర్లు దర్శకత్వం జానపద కళారత్న కంభం పామిలేటి వ్యవహరిస్తున్నారన్నారు. కావున ప్రతి ఒక్కరు పద్య నాటకాన్ని వీక్షించాలని ఆయన కోరారు.

# వేసవికాలంలో మజ్జిగ వితరణ అభినందనీయం

### మౌలాలి సేవలు అభినందనీయం..!

### శ్రీ కోదండరామ స్వామి దేవాలయం అధ్యక్షులు పేర్ల జనార్ధన్



బద్వేల్ , మేజర్‌న్యూస్ : వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఎస్కేబి బ్రాయిలర్ చికెన్ సెంటర్ మౌలాలి తన మానవత్వాన్ని చాటుకొని ఒక నెల రోజులపాటు చలివేంద్రం వద్ద మంచినీటిని ఏర్పాటు చేయడమే కాకుండా ప్రతి శుక్రవారం 4,00 మందికి పైగా మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని మౌలాలి చేపట్టడం సంతోషకరమని శ్రీ కోదండరామస్వామి దేవాలయం అధ్యక్షులు పేర్ల జనార్ధన్ రావు, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె,వి సుబ్బారావు, చెన్నంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పబ్బతి చక్రపాణి, తో పాటు పలువురు అన్నారు, శుక్రవారం మైదుకూరు రోడ్డు మంచినీటి చలివేంద్రం వద్ద సుమారు 400 మంది పైగా మౌలాలి సహకారంతో మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించిన మౌలాలికి పలువురు శాలువాతో సత్కరించి వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు, అనంతరం వారు మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని రెండు చలివేంద్రాల వద్ద ఒక నెల రోజులు పాటు మంచినీటి ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి శుక్రవారం ప్రజలకు మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ఎస్కేబి బ్రాయిలర్ చికెన్ యాజమాని మౌలాలి ఏర్పాటు చేయడం సంతోష కరన్నారు మరికొందరు దాతల ముందుకొచ్చి వేసవి తాపాన్ని నివారించేందుకు మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు, అనంతరం మౌలాలి సేవలను వారు కొనియాడారు,ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు అనుమల శెట్టి సిద్దయ్య, నేలపాటి వెంకటసుబ్బయ్య, జొన్నలగడ్డ సుధాకర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఉగ్రవాదాన్ని రూపుమాపాలి: సిఐటియు



కడప ఎడ్యుకేషన్,మేజర్‌న్యూస్: పహలాగం ప్రాంతాల్లో అతి కిరాతకంగా దుర్మార్గంగా ఉగ్రవాదులు చంపేయడాన్ని తీవ్రంగా సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారి మనోహర్ ,శ్రీనివాసులరెడ్డి, లక్ష్మీదేవిలు సంయుక్త ప్రకటనలో ఖండించారు. జమ్మూ కాశ్మీర్లో పహాలగం ప్రాంతంలో పర్యాటకులను అతి కిరాతకంగా కాల్చివేయడం ఉగ్రవాదుల దుర్మార్గానికి అంతు లేదని తెలిపారు .ఇలాంటి ఉగ్రవాదులను ఏరి వేయాలన్నారు. ఎలాంటి ఉగ్రవాదమైనా ఎటువంటి వారైనా ఉపేక్షించాల్సినటువంటి అవసరం లేదన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉగ్రవాదులను అణిచివేయడానికి గట్టి కృషి చేయాలని కోరారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నలుగురు వాహనదారులకు జరిమానా..!

బద్వేలు టౌన్, మేజర్‌న్యూస్ : బద్వేల్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన 4 ముద్దాయిలను అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బద్వేల్ కోర్టు నందు శుక్రవారం హాజరు పరచగా వారిలో ఇద్దరికీ పదివేల రూపాయలు జరిమానా, మరో ఇద్దరికి రెండు రోజులు జైలు శిక్ష విధించిన అడిషనల్ జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి ముకేష్ కుమార్ ఇద్దరికీ జరిమానా విధించి ఇద్దరికీ రెండు రోజులు జైలు శిక్ష విధించారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపరాదు.. అట్లు పాటిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని బద్వేల్ అర్బన్ సిఐ రాజగోపాల్, ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.